


# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176
https://varthaprabha.com
సమగ్ర వార్తా దినపత్రిక
Circulated Telangana & Andhra Pradesh States

సంపుటి : 23 | సంచిక : 81 ది. 01-06-2020 | విజయవాడ | శనివారం | పేజీలు : 8 | వెల: రూ. 3/-

## ఏపీ ఎలక్షన్స్ - జూన్ 4న బంద్ వాతావరణం..

**అమరావతి మే 31 :(వార్తా ప్రభ ప్రతినిధి):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జూన్ 4వ తేదీన బంద్ వాతావరణం ఏర్పడనుంది. కౌంటింగ్ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఉండేందుకు ముందస్తు ఏర్పాట్లు చేస్తున్నారు. ఇప్పటికే పోలీసులు ముందు జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నారు. ప్రధానంగా సున్నితమైన ప్రాంతాల్లో కేంద్ర బలగాలతో భారీ బందోబస్తును నిర్వహిస్తున్నారు. ముఖ్యంగా పల్నాడు, రాయలసీమ ప్రాంతాల్లో బందోబస్తును తీవ్రతరం చేశారు. కౌంటింగ్ సమయంలో పెద్దయెత్తున ఘర్షణలు తలెత్తే అవకాశాలున్నాయన్న నిఘా వర్గాల హెచ్చరికలతో పోలీసులు అప్రమత్తమయ్యారు. సమస్యాత్మక ప్రాంతాల్లో పెద్దయెత్తున బలగాలు మోహరించాయి. మద్యం దుకాణాలను మూడు రోజుల పాటు మూసివేయాలని నిర్ణయించారు.

# జస్టిస్ ఎవి శేష సాయి సేవలు ప్రసంశనీయం

## ■ హైకోర్టు చీఫ్ జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్



**అమరావతి మే 31 :(వార్తా ప్రభ ప్రతినిధి):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత న్యాయస్థానంలో న్యాయమూర్తిగా జస్టిస్ ఎవి శేష సాయి అందించిన సేవలు ప్రసంశ నీయమైనవని హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ కొనియాడారు.ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో న్యాయమూర్తిగా సేవలు అందిస్తున్న జస్టిస్ ఎవి శేష సాయి పదవీ విరమణ చేయనున్న నేపధ్యంలో శుక్రవారం హైకోర్టు మొదటి కోర్టు హాల్లో ఘనంగా వీడ్కోలు కార్యక్రమం జరిగింది.ఈ వీడ్కోలు కార్యక్రమంలో హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ మాట్లాడుతూ న్యాయమూర్తి జస్టిస్ ఎవి శేషసాయి సేవలను ప్రత్యేకంగా కొనియాడారు.1962లో పశ్చిమ గోదావరి జిల్లా భీమవరంలో సామాన్య కుటుంబంలో పుట్టిన జస్టిస్ శేషసాయి భీమవరంలో గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన పిదప ఏలూరు సిఆర్ రెడ్డి కళాశాలలో న్యాయశాస్త్రం పూర్తి చేసి 1987లో న్యాయవాదిగా ఎన్రోల్ అయ్యారని గుర్తు చేశారు.2013లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో అదనపు న్యాయమూర్తిగా, 2014లో న్యాయమూర్తిగా పదోన్నతి పొంది న్యాయమూర్తిగా విశిష్ట సేవలందించారని తెలిపారు. జస్టిస్ శేషసాయి సహనానికి పెట్టింది పేరుగా న్యాయ వ్యవస్థలో అమూల్యమైన సేవలు అందించారని చీఫ్ జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ పేర్కొన్నారు.జస్టిస్ ఎవి శేషసాయి న్యాయమూర్తిగా తన కెరీర్ లో సుమారు 23 వేల కేసులను పరిష్కరించడం జరిగిందని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ పేర్కొన్నారు. న్యాయవ్యవస్థలో ఇంచుమించు అన్నివిభాగాల్లోను జస్టిస్ శేషసాయి పనిచేసి మంచి సేవలందించారని కొనియాడారు.ముఖ్యంగా ఎపి లీగల్ సర్వీసెస్ అథారిటీ ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ గా జస్టిస్ శేష సాయి సేవలను ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఠాకూర్ ప్రత్యేకంగా ప్రసంశించారు.అలాగే వివిధ జాతీయ బ్యాంకుల సిబ్బందికి నైపుణ్య శిక్షణ అందించారని అన్నారు.అంతేగాక విశాఖపట్నం,రాజమహేంద్రవరం కేంద్ర కారాగారాల్లో శిక్షణా కార్యక్రమాలను నిర్వహించారని చెప్పారు.వివిధ న్యాయ కళాశాలలు,విశ్వ విద్యాలయాల్లో విద్యార్ధులకు న్యాయ పరమైన అవగాహన కల్పించేందుకు జస్టిస్ శేషసాయి కృషి చేశారని తెలిపారు.జస్టిస్ శేష సాయి వారి శేష జీవితం ఆయురారోగ్యాలతో సుఖశాంతులతో సాగాలని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ ఆకాంక్షి ంచారుహైకోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షులు కె.చిదంబరం మాట్లాడుతూ జస్టిస్ శేషసాయి న్యాయమూర్తిగా అనేక అంశాల్లో కీలకమైన తీర్పులు ఇచ్చారని గుర్తు చేశారు.అంతేగాక లీగల్ అవేర్నెస్ కు సంబంధించి అనేక సెమినార్లు, సింపోజియంలు నిర్వహించి అవగాహన కల్పించారని చెప్పారు.ఎపి హైకోర్టు బార్ కౌన్సిల్ అధ్యక్షులు ద్వారకానాథ్ రెడ్డి మాట్లాడుతూ 25 ఏళ్ళు న్యాయవాదిగా,11 సంవత్సరాలు న్యాయమూర్తిగా జస్టిస్ శేషసాయి న్యాయ వ్యవస్థలో విశేషమైన సేవలు అందించారని కొనియాడారు.అత్యంత నిరాడంబరంగా జరిగిన ఈవీడ్కోలు కార్యక్రమంలో పలువురు హైకోర్టు న్యాయ మూర్తులు,రాష్ట్ర న్యాయశాఖ కార్యదర్శి సత్య ప్రభాకర్ రావు,హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్ వై.లక్ష్మణరావు,పలువురు ఇతర రిజిష్ట్రార్లు,సీనియనిర్ న్యాయవాదులు,బార్ అసోసియేషన్, బార్ కౌన్సిల్ సభ్యులు,ఎపి లీగల్ సర్వీసెస్ అథారిటీ,ఎపి జుడీషియల్ అకాడమీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఏడో దశ - తుది విడత పోలింగ్ కు సర్వం సిద్ధం..

## 57 లోక్ సభ స్థానాలలో 904 మంది పోటీ



**న్యూఢిల్లీ :** లోక్‌సభ ఎన్నికల ఘట్టం క్లైమాక్స్‌కు చేరింది. ఏడు విడతల్లో జరుగుతున్న లోక్‌సభ ఎన్నికల్లో భాగంగా తుది దశ ఓటింగ్ రేపు జరగనుంది.. ఏడు రాష్ట్రాలలోని 57 లోక్‌సభ సీట్లకు ఈ దశలో ఎన్నికలు జరగనున్నాయి. మొత్తం 904 మంది అభ్యర్థులు రంగంలో ఉన్నారు. ఏడో దశలో యూపీలో13 లోక్ సభ స్థానాలకు ఎన్నికలు జరగున్నాయి. బీహార్‌లోని 8, పశ్చిమ బెంగాల్‌లో 9, జార?ండ్ 3, పంజాబ్ 13, హిమాచల్ ప్రదేశ్ 4, ఒడిశా 6 లోక్ సభ స్థానాలతో పాటు 42 అసెంబ్లీ సీట్లకు ఎన్నికలు జరగనున్నాయి. అటు కేంద్ర పాలిత ప్రాంతం చండీఘర్‌కు ఈ విడతతోనే ఎన్నికల ప్రక్రియ పూర్తవుతోంది. పంజాబ్ నుంచి అత్యధికంగా 328 మంది అభ్యర్థులు పోటీలో ఉండగా..ఆ తర్వాత యూపీలో 144 మంది , బిహార్‌లో 134 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. ఇక ప్రధాని మోదీ బరిలో నిలిచిన వారణాసి నియోజకవర్గానికి.. ఏడో దశలోనే ఓటింగ్ జరగనుంది. పోలింగ్ నిర్వహణకు అవసరమైన ఈవిఎంలతో సిబ్బంది ఆయా పోలింగ్ కేంద్రాలకు చేరుకుంటున్నారు.

**ఎన్నికల బరిలో మోదీ..** చివరి విడత ఎన్నికల బరిలో వారణాసిలో ప్రధాని మోదీపై.. కాంగ్రెస్ కీలక నేత అజయ్ రాయ్ పోటీ చేస్తున్నారు. దీంతో కాశీలో పోలింగ్ పై ఆసక్తి నెలకొంది. అలాగే బీజేపీకి చెందిన సినీ నటి కంగనా రనౌత్, కాంగ్రెస్ నుండి విక్రమాదిత్య సింగ్ మండి నుండి బరిలో ఉన్నారు. గోరఖ్‌పూర్ నుంచి బీజేపీ అభ్యర్థి రవికిషన్, సమాజ్‌వాదీ అభ్యర్థి కాజల్ నిషాద్ మధ్య పోటీ నెలకొంది. హమీర్‌పూర్ నుంచి బీజేపీ తరఫున అనురాగ్ ఠాకూర్, కాంగ్రెస్ తరఫున సత్యపాల్ సింగ్ బరిలో ఉన్నారు. బెంగాల్‌లోని డైమండ్ హార్బర్‌లో టీఎంసీ అభ్యర్థి అభిషేక్ బెనర్జీ, బీజేపీ అభ్యర్థి అభిజిత్ దాస్ మధ్య పోటీ నెలకొంది. బీహార్‌లోని పాటలీపుత్ర స్థానం నుంచి లాలూ ప్రసాద్ యాదవ్ కుమార్తె మిసా భారతి తన అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు.

**జూన్ ఒకటిన చివరి దశ పోలింగ్ ..** జూన్ 1 జరిగే ఎన్నికలతో దేశ వ్యాప్తంగా 543 స్థానాలకు ఎన్నికల ప్రక్రియ పూర్తవుతోంది. ఇందులో గుజరాత్ రాష్ట్రంలోని సూరత్ స్థానం ఏకగ్రీవం కావడంతో 542 లోక్ సభ సీట్ల ఫలితాలను జూన్ 4న ఎన్నికల కమిషన్ ప్రకటించనుంది . మొత్తంగా ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంలో ఈ శనివారంతో ఎన్నికల క్రతువు పూర్తవుతోంది. ఏప్రిల్ 19వ తేదీన ప్రారంభమైన మొదట దశ పోలింగ్.. జూన్ 1 జరిగే ఏడో విడత పోలింగ్‌తో మొత్తం 542 స్థానాలకు ఎన్నికలు పూర్తవుతాయి. తుదివిడతలో ఎంత పోలింగ్ శాతం నమోదవుతుందన్న విషయంపై ఉత్కంఠ నెలకొంది. ఉదయం 7 గంటల నుంచి సాయంత్ర 6 గంటల వరకు పోలింగ్ కొనసాగుతుంది.

**ఆరు దశలలో తగ్గిన ఓటింగ్ శాతం ..** ఆరు దశల్లో జరిగిన పోలింగ్‌లో ఎవరిది పైచేయి అన్న విషయంపై ఇప్పటికి క్లారిటీ రావడం లేదు. పార్టీలు హోరాహోరీగా భావిస్తున్న ఈ ఎన్నికలను..ప్రజలు మాత్రం సీరియస్‌గా తీసుకున్నట్టు కనిపించడం లేదు. గత ఆరు విడతల్లో నమోదైన పోలింగ్గే అందుకు నిదర్శనం. తొలి దశలో 66.14 శాతం ఓటింగ్ నమోదైంది. ఆ తర్వాత రెండో విడతలో 66.71 శాతం, మూడో దశలో 65.68 శాతం, నాలుగో దశలో 69.16 శాతం, ఐదో దశలో 62.2 శాతం, ఆరో విడత పోలింగ్‌లో 61.98 శాతం పోలింగ్ నమోదైంది. మరోవైపు ఇప్పటికే ఆరు దశల ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించిన ఈసీ.. ఇప్పుడు చివరి దశ ఎన్నికలను కూడా అదే విధంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసింది. మొత్తంగా రెండు నెలలకు పైగా కొనసాగిన సుదీర్ఘ ఎన్నికల ప్రక్రియ..జూన్ 4న ఎన్నికల ఫలితాలతో పూర్తి కానుంది.

## బ్లాక్ మనీ - ఎన్నికల వేళ భారీగా.. 1100 కోట్ల నగదు పట్టివేత

**న్యూఢిల్లీ :** లోక్‌సభ ఎన్నికలు –2024 షెడ్యూల్‌లో భాగంగా రేపు చివరి దశలో పోలింగ్ జరుగనుంది. నిన్నటితో ప్రచారానిక తెర పడింది. ఈ నేపథ్యంలో ఎన్నికలకు షెడ్యూల్ వెలువడిన నాటి నుంచి మే 30వ తేదీ వరకు దేశవ్యాప్తంగా ఐటీ సోదాల్లో రూ.1100 కోట్ల నగదును అధికారులు సీజ్ చేశారు. భారీ మొత్తంలో టన్నుకు పైగా బంగారం కూడా సీజ్ అయ్యింది. అదాయపన్ను శాఖ అందించిన వివరాల ప్రకారం ఎన్నికల సందర్భంగా ఎలక్షన్ కోడ్‌లో భాగంగా దేశ వ్యాప్తంగా ఆదాయ పన్ను శాఖ నిర్వహించిన సోదాల్లో సుమారు రూ. 1100 కోట్ల నగదును సీజ్ చేశారు.

## ఏపీలో మళ్లీ రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదు

### ప్రజలు జాగ్రత్తగా ఉండాలని వాతావరణశాఖ హెచ్చరికలు



**అమరావతి మే 31 :(వార్తా ప్రభ ప్రతినిధి):** ఆంధ్రప్రదేశ్‌లో ఎండల తీవ్రత కొనసా గుతోంది. గత వారం రోజులుగా రోహిణీ కార్తె ప్రభావంతో రాష్ట్రంలో ఉష్ణోగ్రత లు పెరిగి, ఎండల తీవ్రత పెరిగింది. వేడిగాలుల దెబ్బకు జనాలు బెంబెలెత్తి పోతున్నారు. శుక్రవారం గరిష్ఠ ఉష్ణోగ్రతలు 47 డిగ్రీల వరకు నమోదవుతాయని అంచనా వేస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 145 మండలాల్లో వేడి గాలులు వీచే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ హెచ్చరించింది. విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం, నెల్లూరు, కడప, అన్నమయ్య, నంద్యాల, అనంతపురం, సత్యసాయి జిల్లాల్లో వేడిగాలుల తీవ్రంగా ఉండే అవకాశం ఉందని చెబుతున్నారు. మరోవైపు నైరుతి రుతుపవనాలు కేరళను తాకాయి.. అలాగే తమిళనాడులో కొంతమేర, బంగాళాఖాతంలో పలు ప్రాంతాలకు రుతుపవనాలు విస్తరించాయని చెబుతున్నారు. మరో రెండు, మూడు రోజుల్లో తమిళనాడులోని మరికొన్ని ప్రాంతాలకు.. అనంతరం కర్ణాటకలో పలు ప్రాంతాలకు నైరుతి రుతుపవనాలు విస్తరిస్తాయని అంచనా వేస్తున్నారు. అంతేకాదు మరో మూడు నుంచి నాలుగు రోజుల్లో ఏపీలోకి రుతుపవనాలు ప్రవేశించే అవకాశం ఉందంటున్నారు.


## ప్రకటన

ఇందుమూలంగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా.. నా క్లయింటు శ్రీమతి మైనేని ప్రమీల భర్త లేటు కేశవరావు గారి సంజాయిషీ పొంది వారి తరుపున ఈ ప్రకటన సారాంశము ఏమనగా నా క్లయింటు మర్శపూడి గ్రామం నుండి విజయవాడ వెళ్ళు క్రమంలో హనుమాన్ జంక్షన్ బస్‌స్టాండ్ నందు ఆస్తి పత్రాలతో కూడిన "ప్లాస్టిక్ కవరు" పోయినది. అందలి నాక్లయింటు భర్త గారి పేరున కల స్థిరాస్తి చ.గ 211 లు ఖాళీ నివేశ్న స్తలం విక్రయ దస్తావేజు నెం: 2266/2002 తేదీ 7/11/2022 రు అయి ఉన్నది. సదరు ఆస్తి నా భర్తగారు వారు జీవించియున్న కాలంలో కృష్ణాజిల్లా బాపులపాడు మండలం బాపులపాడు గ్రామానికి చెందిన దుట్టా లేటు సాంబయ్య గారి భార్య సూర్యకాంత ఆదిలక్ష్మి నుండి రిజిష్టరు పొందియున్నారు. సదరు దస్తావేజ్ను నాపేరు మీద మార్చు కోనుటకు తగు ఏర్పాట్లు చేయించే క్రమంలో హనుమాన్ జంక్షన్ బస్టాండ్ దగ్గరలో గల జిరాక్స్ షాపు వద్దకు వెళ్ళి నావద్ద గల ప్లాస్టిక్ కవరు తీసి చూడగా పైన తెల్పిన దస్తావేజు జారిపోయినట్లు గమనించితిని, ఎంత ఎతకినను కనబడనలదుశీ ఈ పత్రికా ప్రకటన ద్వారా యావన్మందికి తెలియజేయుచున్నాను. ఎవరికైనా దొరికిన ఎడల అట్టి దస్తావేజును ఈ క్రింది తెల్పిన అడ్రస్ లో సంప్రదించి, అందజేసిన వారికి తగిన పారితోషికం ఇవ్వబడును.

ఇట్లు :

**వుస జయప్రసాద్,** అడ్వకేట్ అండ్ నోటరీ,
వేలేరు – 521110,బాపులపాడు మండలం ,
కృష్ణా జిల్లా,సెల్ నెం: 8106787967.


# ఇష్టానుసారంగా బోర్ల తవ్వకాలు

- రోజురోజుకు అడుగంటుతున్న భూగర్భ జలాలు
- అనుమతులు లేని నీటి వ్యాపారాలు మూడు పువ్వులు ఆరు కాయలు
- పట్టించుకోని సంబంధిత అధికారులు
- వాల్టా చట్టం అమలులో ఉన్న అవేం వారికి పట్టవు





భూగర్భ జలాలను తోడేస్తున్న జల రాక్షసులు





ఇండ్ల మధ్యలో ఏర్పాటు చేసుకున్న నీటి ప్లాంట్లు

**కుత్బుల్లాపూర్ మే 31 (వార్తాప్రభ) :** ఒకవైపు తీవ్రమైన ఎండలు మరొకవైపు నీటిని అవసరాలకు మంచి వాడుతుండడం అనుమతి లేకుండా ఇస్టారీతిగా బోర్లు తవ్వకాలు జరపడం వంటివి భవిష్యత్తు తరాలకు ప్రమాదాన్ని సూచిస్తున్నప్పటికీ పలువురు నిర్లక్ష్యం వహిస్తున్నారు. విషయానికి వస్తే కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లో అక్రమ నీటి వ్యాపారాలు జోరుగా సాగుతున్నాయి. నిత్యం బోర్ల నుండి లక్షల లీటర్ల నీటిని తోడేస్తూ వ్యాపారాలు కొనసాగిస్తున్నారు నీటి వ్యాపారులు. నియోజకవర్గంలో ఎటు చూసినా వందల సంఖ్యలో మినరల్ వాటర్ ప్లాంట్లు పెద్దపెద్ద పంప్ హౌస్ లు దర్శనమిస్తున్నాయి. ఒకవైపు వేసవికాలం వచ్చిందంటే నీటి ఎద్దడితో ప్రజలు సతమాతమవుతుంటే వ్యాపారులు మాత్రం నీటిని తోడేస్తూ తమ వ్యాపారాలను మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగిస్తున్నారు. ఎటు చూసిన గల్లీకొక మినరల్ వాటర్ ప్లాంట్లు పెట్టి ఒక్కో నీళ్ల క్యాను కు 25 రూపాయల చొప్పున వసూలు చేస్తూ తమ దందాలను నడిపిస్తున్నారు. ఇదిలా ఉండగా ఇక పంప్ హౌస్ ల స్టైలు మరోలా ఉంటుంది నిబంధనలకు విరుద్ధంగా ఎలాంటి అనుమతులు లేకుండా పంప్ హౌస్ లు ఏర్పాటు చేసుకొని రోజు 24 గంటలు వందల ట్యాంకర్లతో లక్షల లీటర్ల భూగర్భ జలాలను తోడేస్తూ చుట్టుపక్కల ఉన్న వివిధ రకాల పరిశ్రమలకు నీటి అవసరం ఎక్కువగా ఉంటుంది కాబట్టి వాటికి రవాణా చేస్తూ లక్షల్లో దండుకుంటున్నారు. వ్యాపారులు ఈ వ్యాపారంలో ఎటు చూసినా ప్రజా ప్రతినిధులు వారి బంధువులే ఎక్కువగా ఉంటున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. దశాబ్ద కాలంగా ఈ అక్రమ వ్యాపారాన్ని యదేచ్ఛగా కొనసాగిస్తున్నారు. ఇష్ట రీతిగా 24 గంటలు భూగర్భ జలాలను తోడడంతో భూగర్భ జలాలు అడుగంటు తున్నాయి. అలాగే కొత్తగా నిర్మిస్తున్న భవనాలకు సైతం ఎలాంటి అనుమతులు లేకుండా బోర్లు వేస్తున్నారు. అయినా అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదు. నీటి ఎద్దడి రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నాం..."వాల్టా" చట్టాన్ని పక్కాగా అమలు చేస్తున్నామంటూ పాలకులు, అధికారులు ప్రచారం చేస్తున్నప్పటికీ క్షేత్ర స్థాయిలో కనిపించడం లేదు. ఇంత పెద్ద ఎత్తున నీటి వ్యాపారం కొనసాగుతున్నా అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదు, ఉన్నతాధికారులు నీటి అక్రమ వ్యాపారాలను అడ్డుకోవాలని లేనిపక్షంలో భూగర్భ జలాలు పూర్తిగా అడుగంటుతాయని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

### వాల్టా చట్టం ఏం చెబుతుంది

వాటర్ ల్యాండ్ ట్రీస్ , ఆక్ట్ వాల్టాగా రూపొందించిన చట్టాన్ని ఎవరు పట్టించుకోవడం లేదు. ఈ చట్టం బోరు బావులకు సంబంధించిన అనేక నిబంధనలను తయారు చేసింది. ఎవరైనా సరే బోరు బావి తవ్వుకోవాలంటే ముందుగా ప్రభుత్వ అనుమతి తీసుకోవాలి. సర్వే నంబరు ఆధారంగా రెవెన్యూ సిబ్బంది బోరు వేసే ప్రాంతాన్ని పరిశీలిస్తారు. తదుపరి ఆ అప్లికేషన్‌ను భూగర్భ జల వనరు ల శాఖకు పంపుతారు. అక్కడి టెక్నికల్ అధికారి సర్వే చేసి ఆ ప్రాంతం లో నీరు పడుతాయని ధృవీకరిస్తే అప్పుడు బోరు వేసుకోవడానికి అనుమతినిస్తారు. ఒక వేళ బావిలో నీరు పడకపోతే ఆ బావిని పూర్తిగా పూడ్చి వేయాలి. ఇంత పకడ్బందీగా "వాల్టా" చట్టం రూపొందించినప్పటికీ ఎవరు వీటిని పట్టించుకోవడం లేదు. ఇంట్లో వేసుకునే బోర్ల కు సైతం అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది కానీ డబ్బులు ఇస్తే చాలు వదిలేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. పక్కాగా రూపొందించిన వాల్టా చట్టం ఉల్లంఘనకు గురవుతోంది. నిబంధనల ప్రకారం ఒక బోరు తవ్వాలంటే ముందుగా సంబంధిత మండలాల తహసీల్దార్ల వద్ద అనుమతి తీసుకోవాల్సి ఉన్నప్పటికీ వాటి గురించి ఎవరు పట్టించుకోవడం లేదు. రెవెన్యూ, భూగర్భ జల శాఖ అధికారులను సంప్ర దించి అనుమతులు తీసుకున్న తర్వాత బోరు తవ్వాల్సి ఉంటున్నప్పటికీ వాటిని బేకతార్ చేస్తూ. ఎడా పెడా బోర్లు వేయడం వల్ల వాల్టా చట్టం ఉల్లంఘనకు గురవుతోంది. పంట పొలాల్లో వేసే బోర్లతో పాటు ఇళ్లలో వేస్తున్న బోర్ల తవ్వకాలకు కచ్చింతంగా అనుమతి తీసుకోవాలన్న నిబంధన ఉన్నప్పటికీ ఎక్కడా పాటించడం లేదు. బోరు తవ్వకం కోసం అధికారుల అనుమతులు తీసుకోవాల్సి ఉండగా అవేమీ వారికి పట్టవు. నీళ్ల వాడకం, చెట్లను కాపాడుకోడానికి తీసుకవచ్చిన చట్టాన్ని నిర్వాహకులు ఎవరు పట్టించుకోవడం లేదు. ఇంతకు ముందే సంబంధిత ప్రాంతంలో వంద మీటర్ల దూరం వరకు బోర్లు వేసి ఉంటే ఆ ప్రాంతంలో మళ్లీ బోర్లు తవ్వడానికి ఎట్టి పరిస్థితుల్లోనూ వీలుండదు అయినా సరే ఇష్టానుసారంగా బోర్లు వేస్తున్నారు. నివాస ప్రాంతాల్లో వేసుకునే బోర్లకు సైతం అనుమతులు తీసుకోవాలి. వాల్టా చట్టాన్ని ఉల్లంఘిస్తే రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది.

## అనాధ శరణాలయంలో మయూరి శ్యామ్ నేతృత్వంలో అన్నదాన కార్యక్రమం

**గూడూరు, మే 31 :(వార్తా ప్రభ ప్రతినిధి)** తిరుపతి జిల్లా, గూడూరు రెండవ పట్టణ పరిధిలో ఉన్న అడవయ్యకాలనీ లోని గాడ్ గ్రేస్ సొసైటీవారు నడుపుతున్న అనాధ శరణాలయంలోని నిర్భాగ్యులైన వయోవృద్దులు,పిల్లలకు శ్రీ కృష్ణ సేవా సమితి అధ్యక్షుడు మరియు విజయవాడ రైల్వే డివిజన్ డి ఆర్ యు సి సి మెంబర్ రొటేరియన్ డాక్టర్ శ్యామసుందరరావు ( మయూరి శ్యామ్ యాదవ్) దాతృత్వంతో మాతృమూర్తులు బండి వనమ్మ , బండి కృష్ణయ్య జాపకార్ధం మరియు ఆ దేవదేవుడు శ్రీకృష్ణ పరమాత్మడు ఆశీస్సులతో ప్రతీ నెలా క్రమం తప్పకుండా జరిగే అన్నదానము కార్యక్రమాన్ని ఈ రోజు రుచికరమైన భోజనంతోపాటు,స్వీట్స్ పండు ఫలాలను స్ధానిక బ్యూరో ఆఫ్ సోషల్ సర్వీస్ స్వచ్ఛంధ సేవాసంస్థ అద్యక్షుల ఆధ్వర్యంలో అందజేసారు. పై కార్యక్రమంలో దాత మయూరి శ్యామ్ యాదవ్,కూరపాటి రవీంద్ర బాబు, ఆశ్రమనిర్వాహకులు భాషాజాన్ పాల్ పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికలో మల్లన్న గెలుపు ఖాయం...



**భువనగిరి:మే 31 :(వార్తా ప్రభ ప్రతినిధి)**పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న మొదటి ప్రాధాన్యత ఓట్లతోనే గెలుపొందడం ఖాయమని యువజన కాంగ్రెస్ నాయకుడు మైసొల్ల ప్రవీణ్ కుమార్ అన్నారు.శుక్రవారం వార్తప్రభ పత్రికతో మాట్లాడుతూ..పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటర్లంతా మల్లన్నకు అండగా లిచారని పేర్కొన్నారు.ఓట్లు వేసిన పట్టభద్రులకు కృతజ్ఞతలు తెలిపారు. మల్లన్న ను ఓడించడానికి బిఆర్ఎస్,బిజెపి అనేక కుట్రలు చేశాయని విమర్శించారు.ఈ రెండు పార్టీలు పట్టభద్రుల ఓటర్లను ప్రలోభాలకు గురి చేశారన్నారు.ఓటమి భయంతోనే మా యాదాద్రి భువనగిరి జిల్లా లో బిఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యేలు పది ఏళ్లలో ఎలుగ పెట్టింది ఏమీ లేదని మా జిల్లా వాసి అయిన మల్లన్న కు భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి భువనగిరి నియోజకవర్గం తరపున మంచి గిఫ్ట్ గా మల్లన్నకు మంచి మెజార్టీ వస్తుందని అన్నారు.అసెంబ్లీ ఎన్నికల్లో జిల్లా ప్రజలు బిఆర్ఎస్ పార్టీ కి సారైనా బుద్ధి చెప్పారు అని.అదేవిధంగా ఎంపీ,ఎమ్మెల్సీ ఫలితాల తర్వాత కనుమరుగవ్వడం ఖాయమన్నారు.బిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను విస్మరించిందన్నారు. ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలను జీర్ణించుకోలేకనే బిఆర్ఎస్ పార్టీ రేవంత్ ప్రభుత్వాన్ని విమర్శిస్తుందని పేర్కొన్నారు.

## నేరాలకు పాల్పడితే కఠిన చర్యలు..

■ ఎస్సై డి.మహేందర్..

**వలిగొండ: మే 31 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మండల పరిధిలోని వివిధ గ్రామంలో ఎవరైన మత్తు పదార్థాలకు అలవాటు పడిన (డ్రగ్స్) ఎవరైనా సరఫరా చేస్తున్నా/ సేవిస్తున్నా వెంటనే పోలీస్ వారికి తెలియజేయాలని శుక్రవారం స్థానిక ఎస్ఐ డి.మహేందర్ ఓ ప్రకటనలో తెలియజేశారు.వర్షాకాల




విత్తనాలు నాటే సమయం వచ్చింది కాబట్టి ప్రతీ ఒక్కరు నకిలీ విత్తనాలు మరియు ఎరువుల పట్ల అవగాహన కలిగి ఉండాలి.ఎవరికైనా నకిలీ విత్తనాలు/ఎరువులు అమ్ముతున్నారు.అనే సమాచారం తెలిస్తే వెంటనే పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలని అన్నారు.గ్రామంలోని యువత మత్తు పదార్థాలకు(డ్రగ్స్ ) కు అలవాటు అయి వారి ప్రవర్తనలో ఏమైన మార్పులు కలిగినా వెంటనే వారికి అవగాహన కల్పించడం కోసం పోలీస్ వారికి సమాచారం అందించి పునరావృతం కాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి అని,అదేవిధంగా మత్తు పదార్థాల వల్ల కలిగే దుష్పరిణామాల గురించి అవగాహన కలిగి ఉండి,తమ స్నేహితులకు,తోటి వారికి అవగాహన కల్పించాలి.గ్రామాల్లో ఎవరైనా రాత్రివేళ కొత్త వ్యక్తుల సంచారాన్ని గమనించినట్లయితే వెంటనే డయల్ 100 ద్వారా పోలీసు వారికి తెలియజేయాలని ఎస్సై అన్నారు.

## డ్రైవర్ అప్రమత్తత తప్పిన ప్రమాదం






**గన్నవరం,మే 31 :(వార్తా ప్రభ ప్రతినిధి)** కృష్ణా జిల్లా,గన్నవరం, గాంధీబొమ్మ సెంటర్ లో ప్రయాణికులకు తప్పిన ప్రమాదం.కాకినాడ డిపోకి చెందిన ఇంద్ర బస్సు నుండి వ్యాపించిన పొగలు.అప్రమత్తతో బస్సుని పక్కకు ఆపిన డ్రైవర్.విజయవాడ నుండి సుమారు 40 మంది ప్రయాణికులతో బయలుదేరిన బస్సు.డీజిల్ లీకు కావడం వల్ల పొగలు వ్యాపించియని సమాచారం.

## రేవంత్ రెడ్డి తో కలిసి తుమ్మ బాల కు నివాళులర్పించిన డాక్టర్ ఉగ్ర



**కనిగిరి మే 31 వార్తా ప్రభ ప్రతినిధి** హైదరాబాద్ లో మతసామరస్యం కోసం జీవితాంతం కృషిచేసిన విశ్రాంత ఆర్చ్ బిషప్ తుమ్మ బాల మృతి చెందగా శుక్రవారం కనిగిరి టిడిపి కూటమి అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి తో కలిసి భౌతికయాన్ని సందర్శించి ఘనంగా నివాళులర్పించారు.

## నేడు గుడివాడలో హనుమత్ జయంతి శోభాయాత్ర.. బైక్ ర్యాలీ



**గుడివాడ మే 31 :(వార్తా ప్రభ ప్రతినిధి)** గుడివాడ హిందూ చైతన్య వేదిక మరియు ఆజాద్ హిందూ బోర్డు సంయుక్త ఆధ్వర్యంలో జూన్ నెల ఒకటో తేదీన గుడివాడ పట్టణ పురవీధుల్లో హనుమత్ జయంతి శోభాయాత్ర.. భారీ బైక్ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యులు తెలియచేశారు. కన్యకా పరమేశ్వరి దేవస్థాన ప్రాంగణంలో నిర్వహించిన శోభాయాత్ర కమిటీ సమావేశంలో పలు ధార్మిక సంస్థలు మరియు ఆధ్యాత్మిక సంఘాల సభ్యులు పాల్గొన్నారు. ఒకటవ తేదీ శనివారం సాయంత్రం నాలుగు గంటలకు వాసవీ చౌక్ వద్ద గల శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానం వద్దనుండి శోభాయాత్ర ప్రారంభమవుతుందని కమిటీ సభ్యులు తెలియజేస్తూ ఓల్డ్ మున్సిపల్ కార్యాలయం, నాగవరప్పాడులోని శ్రీ దాసాంజనేయ స్వామి వారి దేవస్థానం, ఏలూరు రోడ్డు, మార్కెట్ సెంటర్ మీదుగా పెద్ద శివాలయం వద్ద గల శ్రీ వీరాంజనేయ స్వామి వారి దేవస్థానం వరకు శోభాయాత్ర జరుగుతుందని కమిటీ సభ్యులు తెలియచేశారు. సందడి వాతావరణం లో జరిగే శోభాయాత్రలో కుల మతాలకు అతీతంగా ప్రజలు పాల్గొనాలని కమిటీ సభ్యులు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశం లో కురాళ్ళ శ్యాంసుందర్, పూనూరు చంద్రశేఖర రెడ్డి, ముడెడ్ల శ్రీధర్, యక్కలి మణిదీప్, జగత్, సానా వాసు, రవి, గుర్రం మురళీ, కెడివిఎ శ్రీనివాస్ మరియు వేమూరి త్రినాథ్ తదితరులు పాల్గొన్నారు.

## వాసవీ క్లబ్ కపుల్స్ గుడివాడ వారి 4వనేత్ర దానం



**గుడివాడ :మే 31 :(వార్తా ప్రభ ప్రతినిధి)** వాసవీ క్లబ్ కపుల్స్ గుడివాడ వారి 4వనేత్ర దానం. నేత్రదాన కమిటీ చైర్మన్ మాజేటి శివ నాగేశ్వర రావు తండ్రి కాంతారావు వయసు (80 సంవత్సరములు) పెద్ద వయసు కారణంగా అనారోగ్యంతో మరణించినారు. వీరికి ఒక కుమార్తె, ఒక కుమారుడు, సంతానము కలరు. నేత్రదానం గురించి అవగాహన కలిగినటువంటి శివ నాగేశ్వరావు తండ్రిగారి మృతి చెందిన వెంటనే నేత్ర దాన ప్రోత్సాహకులు జిల్లా సహాయ కార్యదర్శి వివిఎన్ గాదే మోహన్ బాబు గారికి తెలియపరచంగా.. వారు ఎల్వీ ప్రసాద్ కంటి ఆసుపత్రి వారికి తెలియపరచడం జరిగినది. వారు ఐ టెక్నీషియన్ సాయి ని పంపినారు. వారు నేత్రాలు (కార్నియాను) సేకరించినారు. ఈ కార్యక్రమానికి క్లబ్ అధ్యక్షుడు వివిఎన్ ఎన్ శ్రీనివాసరావు క్లబ్ సభ్యులు మరియు నేత్రాల కమిటీ సభ్యుడు వివిఎన్ ఎమ్. సుబ్రహ్మణ్యం క్లబ్ సభ్యులు వివిఎన్ బి.మురళీ తదితరులు పాల్గొని కాంతారావు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

## ప్రైవేట్ టీచర్లపై అడ్మిషన్ల ఒత్తిడి

■ బోధన, బోధనేతర సిబ్బందికి టార్గెట్లు ఇస్తున్న విద్యాసంస్థల యాజమాన్యాలు ■ అడ్మిషన్లు తెస్తేనే కొనసాగింపు.....! ■ ప్రైవేట్ టీచర్స్,లెక్చరర్స్ ను బానిసల కన్నా హీనంగా చూస్తున్న మేనేజ్మెంట్ ■ వేసవి సెలవుల్లోనూ ఇంటింటికీ వెళ్లి కాంపెయిన్ చేస్తున్న ప్రైవేట్ టీచర్స్ ■ ఐనా....ఏప్రిల్, మే నెలల జీతాలు నిల్ ■ జీవోలు ఉన్నా... వాటిని తుంగలో తొక్కుతున్న మేనేజ్మెంట్స్, విద్యాశాఖ అధికారులు





**మైలవరం,మే 31 :(వార్తా ప్రభ ప్రతినిధి)**' ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలలు, కళాశాలల్లో పనిచేసే బోధన, బోధనేతర సిబ్బంది మెడపై అడ్మిషన్ల అనే కత్తి వేలాడుతోంది. 2024-25 విద్యా సంవత్సరానికి అడ్మిషన్లు భారీగా చేయాలంటూ యాజమాన్యాలు టీచర్లపై తీవ్రస్థాయిలో ఒత్తిడి చేస్తున్నాయి.దీంతో విద్యార్థుల ను భావిభారత పౌరులుగా తీర్చిదిద్దాల్సిన ఉపాధ్యాయుల భవిష్యత్ అగమ్యగోచ రంగా మారింది.ప్రైవేట్ టీచర్స్, లెక్చరర్స్ ను మేనేజ్మెంట్ బానిసల కన్నా హీనంగా చూస్తున్నారు.అడ్మిషన్లు తెస్తేనే ఉద్యోగాలలో కొనసాగుతారని హుకుం జారీ చేస్తున్నారు.చేసేది లేక బోధన, బోధనేతర సిబ్బంది మండుటెండలో సైతం ఇంటింటికీ వెళ్లి కాంపెయిన్ చేస్తున్నారు.వేసవి సెలవుల్లోనూ కాంపెయిన్ చేస్తున్నప్పటికీ వీరికి యజమాన్యాలు ఏప్రిల్, మే నెలల జీతాలు మాత్రం ఇవ్వడంలేదు. సంవత్సరం మొత్తం పని చేస్తున్నా ఇచ్చేది 10నెలల జీతం మాత్రమే. మిగిలిన రెండు నెలల జీతాలు లేక అప్పులు చేయాల్సిన పరిస్థితి.జీవోలు ఉన్నా వాటిని మేనేజ్మెంట్స్, విద్యాశాఖ అధికారులు తుంగలో తొక్కుతున్నారు.మైలవరం:కొత్త విద్యా సంవత్సరం ప్రారంభమవుతుందంటే ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలలు, కళాశాలల్లో పనిచేసే బోధన, బోధనేతర సిబ్బంది గుండెల్లో రైళ్లు పరుగెడుతుంటాయి. యాజమాన్యం చెప్పినన్ని అడ్మిషన్లు చేయించకుంటే ఉద్యోగం ఉంటుందో ఊడుతుందో కూడా తెలియని పరిస్థితి. అందుకే వేసవి సెలవుల్లోనూ ఇంటింటికీ తిరుగుతూ,పిల్లలను తమ విద్యాసంస్థ ల్లో చేర్పించాలని తల్లిదండ్రులను బతిమాలుకుంటున్నారు.స్కూల్లో పిల్లల చేరికకు సంబంధించి సీటు రిజర్వు చేసుకుంటే ఫీజులో రాయితీ ఇస్తామని అడ్మిషన్ ఫారంలో సంతకం చేసేవరకు ఆ ఇంటి చుట్టూ ప్రదక్షిణలు చేస్తుంటారుజిల్లాలో గత నెల రోజులుగా ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలలు, కళాశాలల్లో పనిచేసే బోధన, బోధనేతర సిబ్బంది ఊళ్ళల్లో కాళ్ళ చెప్పులు అరిగేలా తిరుగుతున్నారు.కొత్త విద్యా సంవత్సరంలో జీతాల చెల్లింపు,ఉద్యోగ భద్రత వంటివి ప్రైవేటు టీచర్ల కు కంటిమీద కునుకు లేకుండా చేస్తోంది. యాజమాన్యాలు విధించే షరతులు భరించలేక, అలాగని బయటకు రాలేక సతమతమవుతున్నారు.జిల్లాలోని ప్రైవేటు స్కూళ్లు, కళాశాలల్లో పనిచేసే బోధన, బోధనేతర సిబ్బంది అందరిదీ దాదాపుగా అదే పరిస్థితి.ప్రైవేటు స్కూల్స్,కాలేజీల్లో పనిచేస్తున్న టీచర్లు ఇతర ఉద్యోగులకు మేనేజ్మెంట్స్ టార్గెట్స్ ఇస్తున్నారు.దీంతో ఎండ, గాలివానను సైతం లెక్కచేయక గడప గడప కు తిరుగుతున్నారు.తమ పాఠశాల,కళాశాలల్లో మెరుగైనబోధన ఉంటుందనీ, వచ్చిన ఫలితాలు చూడాలంటూ స్కూల్స్,కళాశాలాల బ్రోచర్లు పిల్లల తల్లిదండ్రులకు చూపుతున్నారు.వారి ఫోన్ నంబర్ తీసుకుని రోజూ రెండుమూడు సార్లు ఫోన్లు చేస్తున్నారు.

### వెట్టిచాకిరి చేయిస్తున్న యాజమాన్యాలు

యాజమాన్యాలు అడ్మిషన్ల టార్గెట్ విధించడమే కాకుండా,మా చేత వెట్టిచాకిరి చేయించుకుంటున్నాయని బోధన, బోధనేతర సిబ్బంది ఆవేదన వ్యక్తంచేస్తున్నారు.సెలవు రోజు, పండుగ దినాల్లో సైతం స్కూళ్లకు వెళ్లాల్సిందేనని పనికి తగ్గ వేతనం మాత్రం ఇవ్వడం లేదని వాపోతున్నారు.ఉన్నత చదువు లు చదివి కూడా జీవనోపాధి కోసం ప్రైవేటు పాఠశాలల్లో పనిచేయక తప్పడంలేదని అంటున్నారు.ఇక్కడేమో ఉద్యోగ భద్రత లేకపోగా పని ఒత్తిడితో తీవ్ర మానసిక క్షోభకు గురవుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇదిలా ఉంటే జిల్లాలో చాలా స్కూల్స్ , కాలేజీల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు ఈఎస్ఐ, పీఎఫ్ సదుపాయం కూడా లేకపోవడం విశేషం.ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి అడ్మిషన్ల భారం తగ్గించి, తమను యాజమాన్యల శ్రమ దోపిడి నుంచి కాపాడాలని ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలలు, కళాశాలల్లో పనిచేసే బోధన, బోధనేతర సిబ్బంది కోరుతున్నారు.

## ఓట్ల లెక్కింపు పూర్తయ్యే వరకు సిబ్బంది జాగ్రత్తగా ఉండాలి

■ జాయింట్ కలెక్టర్ పి.సంపత్ కుమార్
■ ఎల్ హెచ్ఎం ప్రభుత్వ డిగ్రీ కాలేజీ లో ఈవిఎం కౌంటింగ్ పై సిబ్బందికి శిక్షణ




**మైలవరం,మే 31 :(వార్తా ప్రభ ప్రతినిధి)**':సార్వత్రిక ఎన్నికలు-2024 లో భాగంగా కౌంటింగ్ కేంద్రాలలో ఓట్ల లెక్కింపు పూర్తయ్యే వరకు కౌంటింగ్ సిబ్బంది జాగ్రత్తగా ఉండాలని మైలవరం నియోజకవర్గం ఎన్నికల రిటర్నింగ్ అధికారి మరియు జాయింట్ కలెక్టర్ డా.పి.సంపత్ కుమార్ వెల్లడించారు. స్థానిక డా.లకిరెడ్డి హనిమి రెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం ఈవిఎం కౌంటింగ్ సిబ్బందికి శిక్షణ ఇచ్చారు.ఈ సందర్భంగా జెసి సంపత్ కుమార్ మాట్లాడుతూ కౌంటింగ్ విధులకు హాజరయ్యే ప్రతి ఉద్యోగి నిబంధనలను సమగ్రంగా అవగాహన చేసుకోవాలని అన్నారు.ఎలాంటి వివాదాలకు తావు లేకుండా లెక్కింపు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. అనుమతి పత్రాలు ఉన్న ఏజెంట్లను మాత్రమే కౌంటింగ్ కేంద్రాలలోకి అనుమ తించాలన్నారు. కౌంటింగ్ సమయంలో ఏమైనా సమస్యలు తలెత్తితే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని తెలియ జేశారు.జూన్ 4వ తేదీ ఉదయం 6 గంట లకు సిబ్బంది కౌంటింగ్ హాల్ నందు హాజరుకావాలన్నారు.కౌంటింగ్ ప్రక్రియ లోని కీలక అంశాలు అనగా కంట్రోల్ యూనిట్ సంబంధిత టేబుల్ ఇన్చార్జికి అప్పగించిన పిదప కౌంటింగ్ పూర్తి పూర్తయ్యే వరకు తీసుకోవలసిన జాగ్రత్తలు తెలియజేశారు.రౌండ్ల వారీగా కౌంటింగ్ ప్రక్రియ పొందుపరిచిన ఫార్మేట్ లపై ఆర్ఓ మరియు అబ్జర్వర్ల సంతకా లు అయిన తరువాత మాత్రమే ఫలితా లు మీడియాకు అందించాలని తెలిపా రు. కౌంటింగ్ సిబ్బంది మరియు కౌంటింగ్ ఏజెంట్లు వారి యొక్క సొంత వాహనా ల్లో కౌంటింగ్ హాలుకు రాకూడదని, ఏర్పాటు చేయబడిన పాయింట్లు వద్ద తమసొంత వాహనాలు విడిచిపెట్టి ప్రభుత్వం ఏర్పాటు చేసిన వాహనాలు ద్వారా కౌంటింగ్ హాల్ కు చేరుకోవాల్సిం దిగా సూచించారు.కౌంటింగ్ హాలుకు మొబైల్ ఫోన్లు తీసుకురావడం నిషిద్ధమని తీసుకొచ్చిన మొబైల్ ఫోన్లు కూడా కౌంటింగ్ హాలు బయట సంబంధిత కౌంటర్ నందు పొందు పరుచుకుని కౌంటింగ్ పూర్తయిన తర్వాత అధికారుల అనుమతితో వాటిని తిరిగి తీసుకోవలసి ఉంటుంద న్నారు.పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు విషయంలో చేయవలసినవి, అలాగే చేయకూడని విషయాలను కౌంటింగ్ సిబ్బందికి రిటర్నింగ్ అధికారి క్షుణ్ణంగా వివరించారు.కౌంటింగ్ డ్యూటీ వేయబడిన సిబ్బంది ప్రతి ఒక్కరు ఐడి కార్డ్ తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. ఈ సమావేశానికి మైలవరం నియోజకవర్గం ఏఆర్వోలు, టేబుల్ ఇంచార్జ్ లు టీం సభ్యులు తదితరులు హాజరయ్యారు



## విజేతలు

(గేయకవిత)



**రచన.. .సాహిత్య కళాభూణ్**
**డా వేము వందనం**
**చరవాణి: 83743 33907**

పల్లవి:: కదలిరండి
తరలిరండి
వయోవృద్దులారా నేడె
మనకీర్తినిమనఖ్యాతిని
ఈ విశ్వానికి చాటిచెప్ప
చరణాలు:
ముదుసలి ఎండుటాకులు
పండుటాకన్నవారెవ్వరసలు
ఎంచి చూడ ఈ ధరిత్రిపైన
అధికుడు ఎవ్వడునీకన్నా!
"కదలిరండి తరలిరండి"
జ్ఞానులం,విజ్ఞానులంమనమే
సకల శాస్త్రజ్ఞులం మనమే
సంసారమనేమహాసాగరాన్ని
ఈదిన నావికులం మనమే!
"కదలిరండి తరలిరండి"
పిల్లల భవిష్యత్తును మార్చిన
పునాది రాళ్ళం
మనమేలే
అక్షర జ్యోతులు వెలిగించిన
అఖండ జ్ఞానదీపాలంమనమే!
"కదలిరండి తరలిరండి"
చాటాలి మన ఘన చరిత్రలు
అసలు చాటెవ్వడు మనకిల
పిల్లలు విడిపోయిన బాధేల
ఇక నిర్భయులుగా జీవిద్దాం!
"కదలిరండి తరలిరండి"
అనారోగ్యమనల్ని వెంటాడిన
ఆర్థిక ఇబ్బందులు ఎన్నొచ్చిన
మరణానికి అసలు భయమేల
మనోధైర్యమేమన ఆయుధం!
"కదలిరండి తరలిరండి"
యువతకు మార్గ దర్శకులం
సమతమమత ప్రతిరూపాలం
పరిపాలనలో త్రిమూర్తులం
నిజజీవిత మేనిపెస్టోలంమనం
"కదలిరండి
తరలిరండి"
నవ యువకులం మనమేగా
వృద్ధాశ్రమాలసలు మనకేల
రక్తాశ్రువులు మనకు ఇంకేల
జీవిత విజేతలం మనమేగ!
"కదలిరండి తరలిరండి"
యోగులం మనమేలే
మల్లయోధులం మనమే
మహర్షులంమనమే బుష్య
అగ్రగణ్యులం మనమేగా !
"కదలిరండితరలిరండి"
కురు వృద్ధులం మనమే
వయో వృద్ధులం మనమే
సమస్యలను రూపమాపె
అపరదైవాలం మనమేలే!
కదలిరండి తరలిరండి
కదలిరండి తరలిరండి



ఐ.జి.గా ఏబీ వెంకటేశ్వరరావు కి పదవి విరమణ శుభాకాంక్షలు తెలియజేస్తున్న జాతీయ అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభి, మాజీ కార్పొరేటర్ కాకు మల్లికార్జున యాదవ్ –వార్తా ప్రభ, విజయవాడ

## హనుమాన్ ఆలయం వద్ద ఆకట్టుకున్న తుమ్మల సిస్టర్స్ అభినయం





**హనుమాన్ జంక్షన్, మే 31(వార్తాప్రభ)**హనుమాన్ జంక్షన్ లోని ప్రసిద్ధి చెందిన శ్రీ అభయాంజనేయ స్వామి దేవస్థానంలో గత ఐదు రోజులుగా 23 వ హనుమజ్జయంతి వైభవంగా జరుగుతుంది. శుక్రవారం రాత్రి జరిగిన సాంస్కృతిక కార్యక్రమాల్లో బాగంగా తుమ్మల అంజిబాబు కుమార్తెలు కీర్తన, ఖ్యాతిశ్రీ లు కూచిపూడి నాట్యంతో తమ హావభావాలు ప్రదర్శించారు. అనంతరం ఘంటసాల అభినవ కళా సమితి హనుమాన్ జంక్షన్ వారిచే ఆ పాత మధురాలు ఆలపించారు. విజయదుర్గా నాట్యమండలి హనుమాన్ జంక్షన్ బావిశెట్టి అప్పారావు సమర్పించిన రామాంజనేయ యుద్ధం, శ్రీకృష్ణ రాయబారం ప్రదర్శించారు.

# 12 ఏళ్లు దాటితే... నో ఎంట్రీ

**తిరుమల, మే 31 :(వార్తా ప్రభ ప్రతినిధి)**: 12 ఏళ్లు దాటిన వాహనాలను తిరుమల ఘాట్ రోడ్డుపైకి అనుమతించకూడదని టీటీడీ నిర్ణయించింది. తిరుమల ఘాట్ రోడ్డులో రోడ్డు ప్రమాదాలకు చెక్ పెట్టేందుకు గాను టీటీడీ నిర్ణయం తీసుకుంది. తిరుమల ఘాట్‌రోడ్లపై గతంలో ఎప్పుడూ లేనట్లుగా వరుసగా ప్రమాదాలు జరుగుతున్నాయి. గత వారం రోజుల్లో జరిగిన వరుస యాక్సిడెంట్లతో అటు భక్తులు.. ఇటు టీటీడీ అధికారులు ఉలిక్కిపడ్డారు. ఎలాంటి ప్రాణనష్టం జరగకపోయినా.. రెండు ఘాట్ రోడ్లలో కలిపి ఐదారు ప్రమాదాలు జరిగాయి. పదుల సంఖ్యలో భక్తులు గాయపడ్డారు. అప్పుడప్పుడు తిరుమల ఘాట్ రోడ్లలో చిన్నపాటి ప్రమాదాలు జరగడం కామన్. కానీ పదుల సంఖ్యలో భక్తులతో వెళ్తున్న బస్సు, టెంపో లాంటి వాహనాలు పల్టీలు కొట్టడం మరింత టెన్షన్ కలిగిస్తోంది. అయితే ప్రమాదాలకు వాహనదారులు కారణమా.. ఘాట్ రోడ్లలోనే మార్పులు చేయాల్సి ఉందా అన్న చర్చ జరుగుతోంది. తిరుమల ఘాట్‌లో ప్రమాదాలకు స్పీడ్ లిమిట్ నిబంధనలను ఎత్తివేయడం కూడా ఒక కారణమని తెలుస్తోంది. గతంలో అలిపిరి నుంచి తిరుమలకు ప్రయాణ సమయం 28 నిమిషాలుగా ఉండేది. తిరుమల నుంచి అలిపిరికి వచ్చే సమయం 40 నిమిషాలు ఉండాలన్న నిబంధనలు అమలు చేశారు. అంతకంటే వేగంగా వాహనాలు రాకపోకలు సాగిస్తే చర్యలు తీసుకునేవారు. ఓవర్ స్పీడ్, నిబంధనలు ఉల్లంఘించారని ఫైన్లు వేసేవారు. కొద్ది నెలల క్రితం ఈ స్పీడ్ లిమిట్ నిబంధనలను సడలించారు. అప్పటి నుంచి డ్రైవర్లు వాహనాలను ఓవర్ స్పీడ్ తో నడుపుతున్నట్లు గుర్తించారు పోలీసులు. కొందరు డ్రైవర్లు ఓవర్‌టేక్ లు చేస్తూ.. అడ్డగోలుగా హారన్స్ ఊనీతీనీనిబ కొడుతూ ఇతర వాహనాలను ఇబ్బంది పెడుతున్నట్టు తేల్చారు. ఈ సమయంలో అయోమయానికి గురై స్పీడ్ ను కంట్రోల్ చేయలేక వాహనాలు ప్రమాదాలకు గురవుతున్నట్లు చెబుతున్నారు టీటీడీ అధికారులు. తిరుమలకు ప్రతిరోజు వేలాది వాహనాలు వచ్చిపోతుంటాయి. కార్లు, ప్రైవేటు బస్సులు, టెంపోలు, జీపులు ఇలా పదివేల వరకు వాహనాలు వస్తుంటాయి.. వెళ్తుంటాయి. ప్రతిరోజు 9 నుంచి 10 వేల కార్లు రెండవ ఘాట్ రోడ్ల మీదుగా రాకపోకలు సాగిస్తుంటాయి. మరో 3వందల వరకు ఆర్టీసీ బస్సులు తిరుమల.. తిరుపతి మధ్య ప్రతిరోజు భక్తులను తరలిస్తాయి. ఇక టూవీలర్ల రాకపోకలు అయితే వేల సంఖ్యలోనే ఉంటాయి. కరోనా తరువాత తిరుమలకు వచ్చే భక్తుల రద్దీ పెరగడంతో పాటు వాహనాల సంఖ్య కూడా అంతే స్థాయిలో పెరిగింది. ప్రతిరోజు తిరుమలలో 20 వేల వాహనాలు ఉంటాయంటే ఆశ్చర్య పోనవసరం లేదు. రోజురోజుకు తిరుమలకు వస్తున్న భక్తుల రద్దీ పెరుగుతూ వస్తోంది. భక్తులతో పాటు ప్రమాదాలూ పెరుగుతున్నాయి. మొదటి ఘాట్ రోడ్ లో మే 28న ఎలక్ట్రిక్ బస్సు బోల్తా పడింది. ఈ ప్రమాదంలో కొందరు భక్తులకు గాయాలయ్యాయి. అదృష్టవశాత్తు బస్సు పల్టీలు కొట్టకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది. అదే విధంగా మొదటి ఘాట్ రోడ్డులో 6వ మలుపు దగ్గర కర్ణాటకకు చెందిన టెంపో ట్రావెలర్ వాహనం అది తప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో 13 మంది భక్తులకు తీవ్ర గాయాలయ్యాయి. అందులో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. అదేవిధంగా తిరుమలకు వెళ్లే రెండో ఘాట్ రోడ్లో కూడా ముందు వెళ్తున్న వాహనాన్ని ఓవర్ టేక్ చేయబోయి రెండు కార్లు ప్రమాదానికి గురయ్యాయి. మొదటి ఘాట్ రోడ్ లో మరో వాహనం ప్రమాదానికి గురైంది..మరో వైపు 12 ఏళ్లకు పైబడిన వాహనాలను తిరుమల ఘాట్ రోడ్డులో వాహనాలకు అనుమతి ఇవ్వకూడదని టీటీడీ నిర్ణయం తీసుకుంది. సెల్ ఫోన్ డ్రైవింగ్ , వేగంగా వాహనాలు నడపడం, నిద్రలేమి , ఫిట్ నెస్ లేని వాహనాలతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని అధికారులు గుర్తించారు. ఘాట్ రోడ్డులో ఫిట్ నెస్ లేని వాహనాలు ప్రమాదాలకు కారణంగా మారుతన్నాయని అధికారులు చెబుతున్నారు. దీంతో 12 ఏళ్లు దాటిన వాహనాలను తిరుమల ఘాట్ రోడ్డుపైకి అనుమతి ఇవ్వకూడదని టీటీడీ నిర్ణయం తీసుకుంది.

# దివంగతులైన జర్నలిస్టులకు ఘన నివాళి



**తెనాలి,మే 31 :(వార్తా ప్రభ ప్రతినిధి)** జర్నలిజాన్ని పవిత్రంగా నమ్మి త్రికరణశుద్ధిగా బాధ్యతలు నిర్వర్తించిన నిబద్ధత కలిగిన పాత్రికేయుడు ఆర్ఎన్ గోపాలకృష్ణ మరణం పాత్రికేయరంగానికి తీరని లోటని ఏపీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు ఎస్ ఎన్ మీరా అన్నారు. గతేడాది మృతిచెందిన జర్నలిస్టు కందుల శ్యామ్, ఈనెల 24న మరణించిన ప్రెస్ ఫొటోగ్రాఫర్ చుక్కా శ్రీనివాసబాబు మృతి బాధాకరమన్నారు. ఏపీయూడబ్ల్యూజే తెనాలి కమిటి ఆధ్వర్యంలో మృతిచెందిన పాత్రికేయుల సంతాపసభను నిర్వహించారు. కమిటి తెనాలి అధ్యక్షుడు చందు సుబ్బారావు అధ్యక్షత వహించిన సభకు ఐజేయూ సభ్యుడు మార్కండేయులు స్వాగతం పలికారు. తొలుత చనిపోయిన జర్నలిస్టుల చిత్రపటాలకు పూలమాలలు వేసి రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళు లు అర్పించారు. ఎస్ ఎన్ మీరా తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ, విధినిర్వహణలో ఉన్న జర్నలిస్టులు చిన్న వయసులోనే మరణిస్తుండటం ఇటీవలకాలంలో గమనిస్తున్నామని చెప్పారు. ఆరోగ్యబీమాతో ప్రభుత్వం ఆదుకోవాలని, అనారోగ్యంతో మరణిస్తున్న వారికి ప్రభుత్వం జర్నలిస్టులకు 20 లక్షల రూపాయల ఎస్ గ్రెషియా ప్రకటించాలని సూచించారు. విలేకరులు తగు జాగ్రత్తలతో విధులను నిర్వర్తించాలని కోరారు. సీనియర్ పాత్రికేయుడు నిమ్మరాజు చలపతిరావు మాట్లాడుతూ సాధారణమైన కుటుంబాన్నుంచి వచ్చిన ఆర్ఎన్ గోపాలకృష్ణ పాత్రికేయ వృత్తిలో నిబద్ధతతో పనిచేశారని చెప్పారు. ఉపాధ్యాయ వృత్తిలో కొనసాగుతూ రిటైరయ్యాక అర్చకుడిగా జీవితాన్ని గడిపారని వివరించారు. ఐజేయూ సభ్యుడు, సీనియర్ విలేకరి బీఎల్ నారాయణ మాట్లాడుతూ ఆర్ఎన్ గోపాలకృష్ణ, చుక్కా శ్రీనివాసబాబు, కందుల శ్యామ్‌తో తనకు గల అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. ఏపీయూడబ్ల్యూజే జిల్లా ఉపాధ్యక్షులు చొప్పర సుధాకర్,కమిటీ సభ్యులు మురళీ ఎల్.వెంకటేశ్వరరావు, ఏపీ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు కారుమంచి సునీల్ సందీప్, బొల్లిముంత కృష్ణ, దేవయ్య, ఎం.వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.




# కలెక్టరేట్ ఏవో శ్రీనివాస్ పదవీ విరమణ

- అధికారికి విరమణ వరం లాంటిది
- డీఆర్ఓ తిప్పే నాయక్



**కాకినాడ, మే 31 :(వార్తా ప్రభ ప్రతినిధి)**సుదీర్ఘ ఉద్యోగ సర్వీసులో పనిచేసి పదవీ విరమణ చేయడం ఒక వరం లాంటిదని కాకినాడ జిల్లా రెవెన్యూ అధికారి డాక్టర్ డి తిప్పే నాయక్ అన్నారు. సుమారు 37 ఏళ్ల పాటు రెవెన్యూ శాఖలో వివిధ హోదాల్లో పనిచేసి పదవీ విరమణ చేస్తున్న జిల్లా కలెక్టర్ కార్యాలయంలో పరిపాలన అధికారి పొన్నమండ శ్రీనివాసరావు అభినందన, సత్కార కార్యక్రమాన్ని కలెక్టరేట్లోని వివేకానంద హాలులో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హాజరైన డీఆర్ఓ తిప్పే నాయక్ మాట్లాడుతూ ఉద్యోగి చేరిన నాటి నుండి అధికారిగా ఎదిగే క్రమంలో ఎన్నో ఒడిదుడుకులు ఉంటాయని అయినా వాటిని ఎదుర్కొని జయించి ప్రజలకు సేవ చేయడమే లక్ష్యంగా ఎన్నుకోవాలన్నారు. ప్రతీ ఉద్యోగి ప్రజలకు సేవ చేయడమే ఒక బాధ్యతగా ఉండాలన్నారు. అనంతరం పొన్నమండను ఆయన అభినందించారు. ఈ సందర్భంగా పొన్నమండ మాట్లాడుతూ తాను 1987లో అడ్డతీగలలో టైపిస్ట్ ఉద్యోగంతో ప్రారంభించానని అలా అంచలంచలుగా పదోన్నతి తీసుకుంటూ తహశీల్దార్ స్థాయికి రావడం ఆనందంగా ఉందన్నారు. మంచి ఆశయాలు కలిగిన కుటుంబం నుంచి వచ్చానని అందుకే ప్రజలకు సేవ చేయడం తనకు ఇష్టమన్నారు. తన శేష జీవితం భార్య, పిల్లలు మనవళ్ళతో గడపాలని, అలాగే తనకున్న పొలంలో వ్యవసాయం చేసుకుంటూ మిగిలిన కాలాన్ని సద్వినియోగం చేసుకుంటానని పొన్నమండ చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అసోసియేషన్ అధ్యక్షుడు పితాని త్రినాధరావు, కార్యాలయం సిబ్బంది దుర్గాప్రసాద్, సుధారాణి, యమున తదితరులు పాల్గొన్నారు.

# ఐఏఎస్ చదివించడం కోసం మిద్దెల కీర్తి యాదవ్ ను దత్తత తీసుకున్న బీసీ నేత "భేరి"




**హైదరాబాద్, మే 31 :(వార్తా ప్రభ ప్రతినిధి)**శ్రీ భేరి వెంకటమ్మ, వెంకటయ్య యాదవ్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చి. మిద్దెల కీర్తి యాదవ్ ను ఐఏఎస్ చదివించడం కోసం అన్ని విధాలుగా ట్రస్ట్ చైర్మన్,"మానవవాది" భేరి రామచందర్ యాదవ్ ప్రోత్సహిస్తున్నారు. ఈ సందర్భంగా బేరి రామచందర్ యాదవ్ మాట్లాడుతూ సమాజాన్ని ప్రభావితం చేసి మంచి మార్గంలో పయనింప చేయడానికి ఏకైక సాధనం విద్య అని అన్నారు. నేను చదువుకోలేదు, కానీ నాకు చదువు విలువ తెలుసు కాబట్టి, నా స్వగ్రామమైన మిట్ట కంకల్లో ప్రతి ఏటా ప్రాథమిక పాఠశాలలో పుస్తకాల పంపిణీ చేస్తున్నా అన్నారు. ప్రతి సంవత్సరం కొంతమంది విద్యార్థులకు, నిరుద్యోగులకు నా వంతు ఆర్థిక సాయం అందిస్తున్నా అన్నారు. మనిషికి విద్య లేకపోతే గుడ్డివాడితో సమానమని నమ్ముతాననీ, విద్య యొక్క ప్రాముఖ్యత తెలుసు కాబట్టి నా యొక్క తల్లిదండ్రుల పేరిట శ్రీ బేరి వెంకటమ్మ, వెంకటయ్య యాదవ్ మెమోరియల్ ట్రస్టును స్థాపించి నా సొంత ఖర్చులతో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నా అన్నారు. అందులో భాగంగా మిద్దెల కీర్తి యాదవ్ ను ఐఏఎస్ చదివించడం కోసం మా ట్రస్టు ద్వారా ఐఏఎస్ కు సంబంధించిన పుస్తకాలను ఇప్పించడం జరిగింది అని అన్నారు. మిద్దెల కీర్తి యాదవ్ బాగా చదువుకొని ఐఏఎస్ అవ్వాలని సమాజంలోని అసమానతలను తొలగించాలని ధర్మబద్ధంగా న్యాయపక్షంగా ఉండాలని ఇంకా ఎన్నో ఉన్నత శిఖరాలను అందుకోవాలని ఆశీర్వదిస్తూ ఐఏఎస్ చదివే క్రమంలో అన్ని విధాల సహకరిస్తానని హామీ ఇచ్చారు.

# పెన్షన్లపై నోరు విప్పరేం...

**గుంటూరు, మే 31 :(వార్తా ప్రభ ప్రతినిధి)** జూన్ 1 వచ్చేసింది. అధికార,విపక్షాల నుంచి ఎటువంటి ప్రకటన రావడం లేదు. ప్రభుత్వం సైతం స్పందించడం లేదు. దీంతో 60 లక్షల మంది పింఛన్ లబ్ధిదారులు ఆశగా ఎదురుచూస్తున్నారు. ఏప్రిల్, మే నెలలో జరిగిన రగడ అంతా కాదు. మార్చిలో ఎన్నికల నోటిఫికేషన్ వెల్లడయ్యింది. అయితే ఎన్నికల దృష్ట్యా వలంటీర్ల సేవలను పక్కన పెట్టాలని ఈసీ డిసైడ్ అయ్యింది. దీంతో ఇంటింటా పింఛన్ల పంపిణీ ప్రక్రియ నిలిచిపోయింది. ఏప్రిల్ మొదటి వారం వరకు సచివాలయాల వద్ద పింఛన్ల పంపిణీ జరిగింది. మే నెల విషయానికి వచ్చేసరికి కొంచెం ఇబ్బందికర పరిణామం ఎదురైంది. ప్రభుత్వ శాఖలకు చెందిన సిబ్బంది తక్కువగా ఉండడంతో ఇంటింటా.. పింఛన్ల పంపిణీ చేయలేమని ప్రభుత్వం తేల్చి చెప్పింది. అయితే వైసిపికి ప్రయోజనం చేకూర్చేందుకే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఈ ప్రకటన చేశారని అప్పట్లో విపక్షాలు ఆరోపించాయి. మే నెలకు సంబంధించి పింఛన్ల పంపిణీ విషయంలో ఇబ్బందికర పరిస్థితులు ఎదురయ్యాయి. సచివాలయాలు, బ్యాంకుల చుట్టూ పింఛన్ల కోసం తిరిగిన 33 మంది వృద్ధులు చనిపోవడంతో వివాదంగా మారింది. వాలంటీర్లపై చంద్రబాబు విషం చిమ్మారని? ఆయన ఈసీకి ఫిర్యాదు చేయడం వల్లే ఇంటింటా పింఛన్ల పంపిణీ ప్రక్రియ నిలిచిపోయిందని వైసీపీ ఆరోపించడం ప్రారంభించింది. ఉద్దేశపూర్వకంగా పింఛన్ల పంపిణీలో జాప్యం చేశారని.. ఇది ముమ్మాటికి ప్రభుత్వ వైఫల్యం అని చంద్రబాబు తిరిగి ఆరోపణలు చేశారు. అధికార, విపక్షాల మధ్యఆరోపణలు, ప్రత్యారోపణలు కొనసాగాయి. ఎలాగోలా పింఛన్ల పంపిణీ పూర్తయింది. అయితే ఇప్పుడు జూన్ నెలకు సంబంధించి పింఛన్ల పంపిణీ ఎలా అన్న ప్రశ్న ఉత్పన్నమవుతోంది. ఇంటింటికి పంపిణీ చేస్తారా? సచివాలయాల వద్ద అందిస్తారా? లేకుంటే బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తారా? అన్నది తెలియాల్సి ఉంది. ఏప్రిల్, మే నెలకు ముందుగానే అధికార, విపక్షాలు దీనిపై స్పందించాయి. కానీ ఆ రెండు నెలలతో పోల్చుకుంటే ఇప్పుడు వాటి స్పందన అంతంత మాత్రమే. ఎందుకంటే అప్పటికి పోలింగ్ సమయం ఉండేది. ఇప్పుడు పోలింగ్ పూర్తయ్యింది.

# స్ట్రాంగ్ రూమ్ లను సందర్శించిన ఆర్వో



**కాకినాడ, మే 31 :(వార్తా ప్రభ ప్రతినిధి)** కాకినాడ సిటీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి జే. వెంకటరావు శుక్రవారం స్ట్రాంగ్ రూమ్ లను సందర్శించారు. రోజువారీ తనిఖీలలో భాగంగా స్థానిక జేఎన్టీయూకే ఆవరణలోని స్ట్రాంగ్ రూమ్ భద్రతను ఆయన పర్యవేక్షించారు. అక్కడి సిబ్బందికి పలు సూచనలు ఇచ్చారు. అనంతరం కౌంటింగ్ సెంటర్ ను కూడా సందర్శించారు. అక్కడ చేపట్టాల్సిన ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆర్వో మాట్లాడుతూ స్ట్రాంగ్ రూమ్ ల వద్ద పటిష్ట భద్రత ఏర్పాటు చేశామన్నారు. నిరంతరం సీసీ కెమెరాలు నిఘా కూడా ఉంటుందన్నారు. భద్రతను నిరంతరం పర్యవేక్షించేందుకు ఇద్దరు గెజిటెడ్ అధికారులను కూడా నియమించామన్నారు. ఆయన వెంట పలువురు ఎన్నికల అధికారులు,సిబ్బంది ఉన్నారు.

# వడదెబ్బకు వృద్ధురాలు మృతి...




**చంద్రగిరి :మే 31 :(వార్తా ప్రభ ప్రతినిధి)** గత రెండు రోజులుగా భానుడి భగభగలను భరించలేని వృద్ధురాలు వడదెబ్బకు మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. స్థానిక చంద్రగిరి పంచాయతీ పరిధిలోని నాయిరీ బ్రాహ్మణ కాలనీకి చెందిన రాగూరు పద్మావతమ్మ(84), గురువారం ఎండ వేడిమికి తట్టుకోలేక తీవ్ర అస్వస్థతకు గురై తుది శ్వాస విడిచారని కుమారుడు రాగూరు చంద్రశేఖర్ ఆవేదన చెందారు. శుక్రవారం ఉదయం కుటుంబ సభ్యులు బంధుమిత్ర గ్రామస్తుల అశ్రు నయనాల నడుమ పద్మావతమ్మ అంత్యక్రియలు నిర్వహించారు. సీనియర్ సీనియర్ జర్నలిస్టుగా సుదీర్ఘకాలం కొనసాగుతున్న రాగు చంద్రశేఖరను పలువురు పరామర్శించి, తమ విచారం వ్యక్తం చేశారు.

## గ్రామీణ వైద్యులు మారుతున్న వైద్య విధానాలపై అవగాహన పెంచుకోవాలి డా. చప్పిడి



**రామచంద్రాపురం మే 31 :(వార్తా ప్రభ ప్రతినిధి)** డా.బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రామచంద్రాపురం పట్టణం చలకాని భవనం నందు రూరల్ మెడికల్ ప్రాక్టీషనర్స్ సొసైటీ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆర్ఎంపీ అధ్యక్షులు,రాష్ట్ర ఫెడరేషన్ కోశాధికారి డా.చప్పిడి వెంకటేశ్వరరావు, విశిష్ట అతిథిగా కమల నర్సింగ్ హోమ్స్ డా.సి.రామారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో అలాగే మారుమూల నివసించే ప్రజలకు అత్యవసర సమయంలో వైద్య సేవలు అందిస్తూ ప్రజల మన్ననలు పొందుతున్న మెడికల్ ప్రాక్టీషనర్స్ అందరు కూడా రాబోయే కాలంలో తగు జాగ్రత్తలు తీసుకుంటూ తమ పరిధి మేరకు ప్రజలకు వైద్య సేవలు అందిస్తూ ఎమర్జెన్సీ కేసులను దగ్గరలో గల క్వాలిఫైడ్ డాక్టర్స్ కు సిఫార్సు చేయాలని తెలిపారు. అలాగే వైద్యంలో ఎటువంటి సందేహాలు ఉన్న దానికి సంబంధించిన వైద్యులను గాని సొసైటీ పెద్దలను గాని అడిగి వాటిని నివృత్తి చేసుకుంటూ ముందుకు వెళ్లాలని కోరారు. అలాగే డాక్టర్ అనే బిరుదును ప్రజలచే అందుకున్న కారణంగా డాక్టర్ అని పిలవబడుతున్నారని దానిని ఆసరాగా తీసుకుని ఎటువంటి అనుభవం లేని వైద్యం చేయడం సరికాదని అలాగే ఔషధాల పట్ల అవగాహన లేకుండా పేషెంట్లకు రాయడం వల్ల లేనిపోని అనర్థాలకు దారి తీసే అవకాశం ఉందని దీన్ని దృష్టిలో పెట్టుకుని ప్రతి ఒక్కరూ నమ్మకంతో కూడిన వైద్యాన్ని ప్రజలకు అందించాలని కోరారు. అనంతరం డా.సి. రామారావు మాట్లాడుతూ ఎప్పటికప్పుడు మారుతున్న వైద్య విధానాన్ని అవగాహన చేసుకుంటూ ముందుకు వెళ్లాలని, వైద్యాన్ని వ్యాపారంలో కాకుండా వృత్తిగా చేసినప్పుడే ఆత్మసంతృప్తి ఉంటుందని, వైద్య పరంగా ఎటువంటి సందేహాలు ఉన్నా తమ వంతుగా అందరికీ కమల నర్సింగ్ హోమ్ అందుబాటులో ఉంటుందని తెలిపారు. ఈ సంవత్సరం నుండి కమల నర్సింగ్ హోమ్ లో ఆరోగ్యశ్రీ సేవలను ప్రారంభించడం జరిగిందని దీనిని అందరూ ఉపయోగించుకుని వారికి సహాయ పడాలని కోరారు. ఈ కార్యక్రమంలో డా.కే వి వి.సత్యనారాయణ, ఆర్ఎంపీ కోశాధికారి దంగేటి వెంకటరమణ(చినబాబు), డా.కృష్ణారావు,దేవానంద్ తదితరులు పాల్గొన్నారు.

# పంట రుణాలకు వడ్డీ చెల్లించి రెన్యువల్ చేసుకోండి



**ధర్మవరం మే 31 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ధర్మవరం పట్టణంలో గల ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు నందు పంట రుణాలు పొందిన రైతులకు సకాలంలో వడ్డీ చెల్లించి రెన్యువల్ చేసుకోవాలని ధర్మవరం మెయిన్ శాఖ ఏపీజీబీ బ్యాంక్ మేనేజర్ మద్దిలేటి శుక్రవారం తెలిపారు. ఆయన మాట్లాడుతూ. గతంలో పంట రుణాలు పొందిన రైతులు గడువులోగా పంట రుణాలు రెన్యువల్ చేసుకుంటే వడ్డీ లేని రుణం బీమాకు అర్హులవుతారన్నారు. జూన్ 30 వరకు ఆయా గ్రామాల రైతులు రెన్యువల్ చేసుకోవాలన్నారు.

# నికోటిన్ చక్రబంధం నుంచి బయటపడండి..

■ ఊపిరితిత్తులు క్యాన్సర్ వ్యాధులకు కారణమైన పొగాకు, గుట్కా, ఖైనీ దూరంగా ఉండండి..

■ జిల్లా ప్రజలకు జిల్లా కలెక్టర్ యస్ డిల్లీరావు హితవు



**విజయవాడ పశ్చిమ మే 31 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మత్తుపద్దార్థాల వల్ల కలిగే అనార్థాలను వివరించి ఊపిరితిత్తులు, క్యాన్సర్ వ్యాధులకు కారణమైన పొగాకు, గుట్కా, ఖైనీ వంటి మత్తుపదార్థాల నుండి ఆరోగ్యాన్ని పరిరక్షించుకునేలా ప్రతి ఒక్కరిని చైతన్యవంతులను చేయాలని జిల్లా కలెక్టర్ యస్ డిల్లీరావు పిలుపునిచ్చారు. ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా శుక్రవారం స్థానిక కలెక్టరేట్ ఛాంబర్‌లో జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు ప్రభుత్వ శాఖలు, స్వచ్ఛంద సంస్థల సహకారంతో ముద్రించిన అవగాహన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పొగాకు వినియోగంతో ఊపిరితిత్తులు దెబ్బతినడమే కాకుండా క్యాన్సర్ వంటి భయంకరమైన వ్యాధుల బారిన పడి ప్రాణాలు కొల్పోయే ప్రమాదం ఉందన్నారు. పొగాకు ఉత్పత్తులను వినియోగించేవారిలో ఆవయువాలు పాడ్కె ప్రతి రోజు దేశవ్యాప్తంగా సగటున 3,500కు పైగా మరణాలు సంభవిస్తున్నాయన్నారు. విద్యాసంస్థల సమీపంలో పొగాకు ఉత్పత్తుల విక్రయాలు జరపకూడదనే నిబంధనను జిల్లా వ్యాప్తంగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా యువతీ యువకులు పొగాకు ఉత్పత్తుల వినియోగ వ్యామోహంలో పడకుండా తల్లిదండ్రులు ఎప్పటికప్పుడు వారి అలవాట్లను గమనించాలని సూచించారు. పిల్లలు పొగాకు ఉత్పత్తులను వినియోగిస్తున్నట్లు అనుమానం వస్తే వారికి పొగాకు వినియోగం వల్ల కలిగే దుష్ప్రభావాలను వివరించాలన్నారు. ఇప్పటికే స్వచ్ఛంద సంస్థల ద్వారా కళాశాలలు, ఉన్నత విద్యాసంస్థల్లో పొగాకు దుష్ఫలితాల అంశంపై అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామన్నారు. పొగాకు వినియోగం, ధూమపానం అలవాటు ఉన్న వారితో పాటు వారి కుటుంబ సభ్యులు కూడా వ్యాధుల బారిన పడతున్నారన్నారు. పొగాకు వలన కలిగే దుష్ఫలితాలను ప్రజలకు ముఖ్యంగా యువతకు వివరించి అలవాట్లకు దూరంగా ఉంచాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపైన ఉందన్నారు. పొగాకు ఉత్పత్తుల అలవాటు పడిన వారు మానుకునేందుకు జిల్లా ఆసుపత్రి, ప్రాథమిక ఆరోగ్య, కేంద్రాల్లో కౌన్సిలర్స్ ద్వారా కౌన్సిలింగ్ నిర్వహించడం జరుగుతుందన్నారు. కోట్పాయాక్ట్ జిల్లాలో కట్టుదిట్టంగా అమలు చేసేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలతోపాటు స్థానికంగా పొగాకు నిషేద ఉత్పత్తుల అమ్మకాలు జిల్లాలో జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు. పోస్టర్ విడుదల కార్యక్రమంలో ఫోరం ఫర్ చైల్డ్ ౖటట్స్ జిల్లా కో-ఆర్డినేటర్ అరవ రమేష్, ఎన్ఎస్ఎస్ వాలంటీర్ జోష్ ఆకృత్, శ్రీ దుర్గామల్లేశ్వర సిద్ధార్థ మహిళ కళాశాల విద్యార్థులు జి. స్నేహ, యం.సుధీష్న, జి.తన్యశ్రీ అన్ను వర్మ, పాల్గొన్నారు.

# సబ్సిడీపై పచ్చి రొట్ట విత్తనాలు ఆర్.బి.కెల ద్వారా పంపిణీ



**గంపలగూడెం,మే 31:. వార్తాప్రభ ప్రతినిధి.**పచ్చి రొట్టె ఎరువులు 50 శాతం సబ్సిడీపై రైతు భరోసా కేంద్రాల ద్వారా అందజేస్తున్నట్లు స్థానిక వ్యవసాయ శాఖ అధికారి బి. సాయి శ్రీ తెలియజేశారు. మండలానికి 250 క్వింటాళ్ల జిలుగులు, 150 క్వింటాళ్ల పిల్లి పెసలు , 290 క్వింటాళ్ల జనుములు మంజూరయ్యాయని వ్యవసాయ అధికారి బి. సాయి శ్రీ తెలిపారు. రైతులు పట్టాదారు పాస్ పుస్తకం ,ఆధార్ జిరాక్సు తీసుకొచ్చి రైతు భరోసా కేంద్రాల్లో సబ్సిడీపై వచ్చిన విత్తనాలను కొనుగోలు చేయవచ్చని తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సాయి శ్రీ విజ్ఞప్తి చేశారు.

# ఈసీఐ మార్గదర్శకాలకు అనుగుణంగా పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపు

■ అధికారులు, సిబ్బంది పూర్తిస్థాయిలో అవగాహన పెంపొందించుకోవాలి ■ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్.డిల్లీరావు



**విజయవాడ పశ్చిమ మే 31 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఈసీఐ మార్గదర్శకాలకు అనుగుణంగా పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపు చేపట్టేందుకు అధికారులు, సిబ్బంది పూర్తిస్థాయి అవగాహన పెంపొందించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్.డిల్లీరావు సూచించారు.శుక్రవారం కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో కలెక్టర్ డిల్లీరావు నేతృత్వంలో పోస్టల్ బ్యాలెట్ కౌంటింగ్ అధికారులు, సిబ్బందికి శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమంలో కలెక్టర్ డిల్లీరావు... పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపునకు సంబంధించి ప్రతి దశలో అనుసరించాల్సిన విధివిధానాలను వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డిల్లీరావు మాట్లాడుతూ పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపు ప్రక్రియ ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా సజావుగా సాగేందుకు నోవా, నిమ్రా కళాశాలల్లో ప్రత్యేకంగా ఏర్పాట్లు చేశామని.. అధికారులు, సిబ్బందికి నాణ్యతతో ఇస్తున్న శిక్షణ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్ (వీఎఫ్‌సీ), పోస్టల్ ఓటింగ్ సెంటర్ (పీవోసీ), హెూం ఓటింగ్, ఎలక్ట్రానికల్లీ ట్రాన్స్‌మిటెడ్ పోస్టల్ బ్యాలెట్ సిస్టమ్ (ఈటీపీబీఎస్) ద్వారా వచ్చిన పోస్టల్ బ్యాలెట్ల ఓట్ల లెక్కింపును అత్యంత పారదర్శకంగా నిర్వహించాలని.. రౌండ్ల వారీగా ఓట్ల లెక్కింపులో వేగంతో పాటు కచ్చితత్వం అత్యంత ప్రధానమన్నారు. ప్రతి టేబుల్‌కు కౌంటింగ్ సూపర్‌వైజర్, కౌంటింగ్ అసిస్టెంట్లు, మైక్రో అబ్జర్వర్ ఉంటారన్నారు. ఒక్కో టేబుల్‌కు కేటాయించిన అధికారుల బృందం పూర్తిస్థాయిలో సమన్వయంతో పనిచేయాలన్నారు. ఫారం-13సీ, ఫారం-13ఏ (డిక్లరేషన్), ఫారం-13బీ స్థాయుల్లో రిజెక్షన్ల నిబంధనలు, డిక్లరేషన్‌లో సీరియల్ నంబరు, ఓటరు సంతకం, అటెస్టర్ సంతకం తదితరాలతో పాటు బ్యాలెట్‌లో మార్కింగ్, ట్యాబ్యులేషన్ తదితరాలకు సంబంధించిన అంశాలను కలెక్టర్ డిల్లీరావు వివరించారు. 50 చొప్పున ఉన్న పోస్టల్ బ్యాలెట్ల కట్టలను వేరుచేసి సజావుగా లెక్కించే విధానాన్ని ప్రాక్టికల్‌గా వివరించారు. శిక్షణ కార్యక్రమంలో డీఆర్‌వో వి.శ్రీనివాసరావు, పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారి కె.శ్రీనివాసరావు, డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ ఎం.పురేంద్ర, ఎన్నికల సిబ్బంది నోడల్ అధికారి ఎం.రజనీ కుమారి, కలెక్టరేట్ ఏవో సీహెచ్ నాగలక్ష్మి, ఎన్నికల సెల్ సూపరింటెండెంట్ ఎం.దుర్గాప్రసాద్ తదితరులు హాజరయ్యారు.

# చిన్నారుల క్షేమం కొరకు వేసవి సెలవులను పొడిగించండి

■ రాష్ట్రంలో జిల్లా కలెక్టర్ లకు నేటి గాంధీ ఆర్ ఆర్ గాంధీ నాగరాజన్ విజ్ఞప్తి



**విజయవాడ పశ్చిమ మే 31 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఈ ఏడాది వేసవిలో రాను రాను పగటిపూట ఉష్ణోగ్రతలు పెరుగుతున్న దరిమిలా కళాశాలలకు, ప్రాథమిక, ఉన్నత పాఠశాలల వేసవి శలవులు పొడిగుంచాలని రాష్ట్రంలో జిల్లా కలెక్టర్ లకు నేటి గాంధీ,గాంధిదేశం సోషల్ వెల్ఫేర్ ట్రస్ట్ వ్యవస్థాపకులు ఆర్ ఆర్ గాంధీ నాగరాజన్ శుక్రవారం ఓ ప్రకటనతో విజ్ఞప్తి చేశారు. ఓ పక్కన విజయవాడలో కలుషిత తాగునీరు ప్రజలు ప్రాణాలు తీస్తున్నాయి.మరోవైపు సూర్య భగవానుడు తీవ్ర ఉగ్రరూపం దాల్చిన చందంగా ఎండలు భగ భగ మండుతున్నాయి.ఇలాంటి తరుణంలో స్కూళ్లు కాలేజీలు పునప్రారంభం జరిగుతే. ఏ స్థాయి విద్యార్థులైనా వడదెబ్బ కి గురయ్యే ప్రమాదం ఉంది.అందుకే రాబోయే ప్రభుత్వం ఎవరైనా కావచ్చు. వారికి నేను నమస్కరించి, ఈ విజ్ఞప్తి చేస్తూన్నాను. నిప్పులు చెరుగుతున్నఎండలు తగ్గేవరకూ పాఠశాలలు, కళాశాలలు, ప్రారంభించొద్దని వాతావరణం మార్పులు చెంది చల్ల బడిన తరువాత ప్రారంభించమని నేటి గాంధీ తన ప్రకటనలో పేర్కొన్నారు.అలాగే ఈ లోపు కరెంట్ కోత జరగకుండా చర్యలుచేపట్టమని, ప్రస్తుత ప్రభుత్వం విధానాలలో ఇవి పాటించమని,తల్లి మనసుతో పాలించాలని, అహింస పాలన విధానాలకు మార్గంగా వుండాలని,ఇది పత్రిక మూలంగా కోరుచున్నాను. కలెక్టర్లు, దయచేసి ప్రభుత్వానికిఆలోచనలు ఇవ్వమని, ఇక్కడ ప్రతి బిడ్డ ఆరోగ్యము వారి తల్లి తండ్రులఆరోగ్యము వారి క్షేమానికి స్ఫూర్తిదాయకంగా వుండాలని కోరుచున్నాను. అన్నారు.

# సజావుగా పెన్షన్ల పంపిణీకి పటిష్ట చర్యలు

## అధికారులు,సిబ్బందిసమన్వయంతో వ్యవహరించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి - జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు



**విజయవాడ పశ్చిమ మే 31 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఎన్నికల ప్రవర్తనా నియమావళి (ఎంసీసీ)ని పాటిస్తూ సామాజిక భద్రతా పెన్షనర్లకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా పెన్షన్ పంపిణీ ప్రక్రియ సజావుగా సాగేలా క్షేత్రస్థాయిలో పటిష్ట చర్యలు తీసుకోవాలని.. అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఎస్.డిల్లీరావు ఆదేశించారు.జూన్ 1వ తేదీ శనివారం నుంచి చేపట్టాల్సిన సామాజిక భద్రతా పెన్షన్ల పంపిణీపై క్షేత్రస్థాయిలో తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు మార్గనిర్దేశనం చేసేందుకు జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు శుక్రవారం డీఆర్‌డీఏ ప్రాజెక్టు డైరెక్టర్, మునిసిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు తదితరులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. మండలాలవారీగా పెన్షన్ల సంఖ్య, డీబీటీ మొత్తం, డోర్ టు డోర్ పంపిణీకి బ్యాంకుల నుంచి డ్రా చేయాల్సిన నగదుబీ గ్రామ, వార్డు స్థాయిలో తీసుకోవాల్సిన చర్యలు తదితరాలను సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డిల్లీరావు మాట్లాడుతూ జిల్లాకు సంబంధించి వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, డప్పు కళాకారులు, గీత కార్మికులు, నేత కార్మికులు తదితర కేటగిరీలకు చెందిన 2,36,726 పెన్షన్లలో 1,80,216 పెన్షన్ల మొత్తాన్ని డీబీటీ ద్వారా బ్యాంకు ఖాతాల్లో జమచేయడం జరుగుతుందని.. అదే విధంగా 56,510 పెన్షన్లను లబ్ధిదారులకు డోర్ టు డోర్ విధానంలో ఇంటి వద్దనే పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. దివ్యాంగులు, తీవ్ర అనారోగ్యంతో లేవలేని స్థితిలో ఉన్నవారికి, మంచం లేదా వీల్‌ఛైర్‌కు పరిమితమైన వారికి, సైనిక సంక్షేమ పింఛన్లు పొందుతున్న యుద్ధవీరుల వృద్ధ వితంతువులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఇంటి వద్దనే పెన్షన్లు నగదు రూపంలో అందజేయడం జరుగుతుందన్నారు. బ్యాంకు ఖాతాల్లో వివిధ కారణాల వల్ల నగదు జమకాని వారి జాబితాలు కూడా అందుబాటులో ఉన్నాయని వారికి కూడా ఇంటివద్దే పెన్షన్లు పంపిణీ చేయనున్నట్లు వివరించారు. జూన్ 1న డీబీటీ ద్వారా బ్యాంకు ఖాతాల్లో జమచేసేందుకు, డోర్ టు డోర్ పంపిణీని జూన్ 3లోగా పూర్తిచేసేందుకు కృషిచేయాలని కలెక్టర్ డిల్లీరావు సూచించారు. మే నెలలో బ్యాంకింగ్ బిజినెస్ కరస్పాండెంట్ల కీలక భాగస్వామ్యం వల్ల జిల్లాలో పెన్షన్ల పంపిణీ విజయవంతంగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా జరిగిందని.. ఈసారి కూడా అదేవిధమైన కార్యాచరణను అనుసరించాలని కలెక్టర్ డిల్లీరావు సూచించారు. టెలీ కాన్ఫరెన్స్‌లో విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, డీఆర్‌డీఏ ప్రాజెక్టు డైరెక్టర్ కె.శ్రీనివాసరావు, మునిసిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

# క్రిమినల్ కేసుల్లో పాల్గొంటే చర్యలు -జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి



**మచిలీపట్నం మే 31 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మచిలీపట్నం శుక్రవారం శాంతి భద్రతలకు, ప్రజాశాంతికి విఘాతం కలిగించేలా అల్లర్లు, గొడవలను ప్రేరేపితం చేసి అశాంతిని సృష్టిస్తే ఉపేక్షించేది లేదు అని జిల్లా ఎస్పీ తెలిపారు. జిల్లావ్యాప్తంగా కలెక్టర్ ఉత్తర్వుల మేరకు బైండోవర్ నిబంధనలు ఉల్లంగించిన10 మంది వ్యక్తులపై లక్ష రూపాయలు ,50 వేల రూపాయలు చొప్పున జరిమానా విధించిన సంబంధిత మండల్ ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్లు. ఎన్నికల్లో ప్రజా శాంతికి విఘాతం కలిగించే ట్రబుల్ మాంగర్స్, రౌడీ షీటర్ లు, గత ఎన్నికల్లో నేరాలకు పాలు పడిన వారు, శారీరక/భౌతికంగా దాడి చేసిన వారిని,నేర చరిత్ర కల్గిన వారిని సమస్యల సృష్టించే వ్యక్తులపై జిల్లా ఎస్పీ అద్నాన్ నయీమ్ అస్మి ఆదేశాల మేరకు ఆయా పోలీస్ స్టేషన్ అధికారులు అటువంటి వారిని గుర్తించి వారిపై క్రమశిక్షణ కొరకే స్థానిక మండల తహసిల్దార్లు ముందు ఉంచగా 6 నెలలపాటు మంచి ప్రవర్తన కొరకై 1 ,00,000 నుండి 50,000 రూపాయల కొరకు పూచికత్తు బాండ్లతో బైండోవర్ కేసులు నమోదు చేయడం జరిగినది. అయినప్పటికీ వారి యొక్క ప్రవర్తన మారకపోగా మరల అదే తరహా నేరాలు చేసి క్రిమినల్ కేసులలో పాల్గొనడంతో వారిని ఎస్పీ ఆదేశాల మేరకు బైండోవర్ నిబంధనలు ఉల్లంఘించినందుకు గాను సంబంధిత వ్యక్తులను వారి యొక్క స్థానిక ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ లు ముందు ప్రవేశపెట్టగా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ యొక్క ఉత్తర్వులు మేరకు మండల ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్లు నేరం చేసిన వారిపై విచారణ జరిపి నిబంధనలు ఉల్లంఘించిన వారికి లక్ష రూపాయలు/ 50 వేల రూపాయల జరిమానా విధించడం జరిగింది.ఈ విధంగా ఎవరైనా వ్యక్తులు పోలీస్ స్టేషన్ పరిధిలో మంచి ప్రవర్తన కొరకై బైండ్ ఓవర్ అయ్యి తిరిగి మరల శాంతి భద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడితే, అల్లర్లు సృష్టిస్తే, గొడవలకు దిగి బైండోవర్ నిబంధన ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఈ విషయంలో ఎవరిని ఉపేక్షించేది లేదని జిల్లా ఎస్పీ హెచ్చరికలు జారీ చేశారు.

# విద్యాశాఖ అనుమతులు లేకున్న ముందస్తు అక్రమ అడ్మిషన్లు అరికట్టాలి



**ఎమ్మిగనూరు మే 31 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఎమ్మిగనూరు పట్టణంలో పర్మిషన్ లేనటువంటి సర్వజ్ఞ కిడ్స్ అక్రమ అడ్మిషన్లు, స్కూల్ ని సీజ్ చేయాలని ఈరోజు పీ ఎస్ యు ప్రగతిశీల విద్యార్థి సంఘం, ఆర్ యు ఎస్ ఎఫ్ రాయలసీమ యునైటెడ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో పట్టణంలో తహసిల్దార్ చిరంజీవి కి వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా పీ ఎస్ యు జిల్లా కార్యదర్శి సురేష్,ఆర్ యు ఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షుడు రఘునాథ్ మాట్లాడుతూ ఎమ్మిగనూరు పట్టణంలో విద్యా సంవత్సరం మొదలుకాకముందే ప్రభుత్వ నియమ నిబంధనలకు విరుద్ధంగా సర్వజ్ఞ కిడ్స్ పాఠశాల అక్రమ అడ్మిషన్లు, రంగు రంగుల పాంప్లెంట్లు, పోస్టర్లు వెలుగులోకి రావడం జరుగుతుందని ఇదే కాకుండా ఈ స్కూలుకి విద్యాశాఖ అనుమతులు ఎటువంటి పర్మిషన్లు లేకపోయినా కూడా అడ్మిషన్ల కొరకు రంగురంగు కరపత్రాలతో ప్రతి ఇంటి ముంగట ప్రతి ఇంటి పాంప్లెట్స్ లు,న్యూస్ పేపర్ లో ఈ పంప్లేట్స్ కనబడడం జరుగుతున్న కూడా విద్యాధికారులు మాత్రం నిమ్మకు నీరు ఎత్తనట్లు వ్యవహరిస్తూ విద్యార్థుల బంగారు భవిష్యత్తును మొగ్గలోని తుంచి వేస్తున్నానని వారు వాపోయారు.ఇకనైనా విద్యాధికారం నిద్ర మబ్బులు వీడి అక్రమ అడ్మిషన్లు చేస్తున్నటువంటి ఈ స్కూలు సీజ్ చేసి, ఈ స్కూల్ యాజమాన్యంపై క్రిమినల్ కేసు నమోదు చేయాలనివారు డిమాండ్ చేశారు.లేనిపక్షంలో దశలవారీగా ఉద్యమాలు చేపడతామని వారు హెచ్చరించారు.రవి, కుమార్, రాజు,రాము,తదితర నాయకులు పాల్గొన్నారు

# బెజవాడ కనకదుర్గమ్మ నిత్యాన్నదాన ట్రస్ట్ కి రూ 1 లక్ష విరాళం అందజేత



**విజయవాడ పశ్చిమ మే 31 :(వార్తా ప్రభ ప్రతినిధి)**శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రి పైఆలయము సన్నిధిలో ప్రతిరోజూ జరుగు నిత్య అన్నదానము పథకంనకు వెంకట్ నగర్, కాకినాడ కు చెందిన ఎస్.గుల్షన్ రూ. 1,00,000/-లను దేవస్థానం నందు జరుగు అన్నదానం నిమిత్తం అన్నదానం జరుపుటకు చెక్కు రూపములో విరాళముగా ఆలయ ఈవో ని కలిసి శుక్రవారం దేవస్థానంనకు అందజేశారు. దాత కుటుంబంనకు ఆలయ అధికారులు అమ్మవారి దర్శనము కల్పించగా, వేదపండితులు వేదాశీర్వచనం చేయగా ఆలయ అధికారులు అమ్మవారి ప్రసాదములు, శేషవస్త్రం, చిత్రపటం అందజేశారు.

# రాష్ట్ర బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు , మాజీ కేంద్ర మంత్రి, శ్రీమతి దగ్గుబాటి పురంధేశ్వరి దేవిని మర్యాదపూర్వకంగా కలిసిన బుల్లా



**విజయవాడ పశ్చిమ మే 31 :(వార్తా ప్రభ ప్రతినిధి)**రాష్ట్ర బీజేపీ అధ్యక్షురాలు శ్రీమతి దగ్గపాటి పురంధేశ్వరి దేవిని బీజేపీ నాయకులు 49 వ,డివిజన్ కార్పొరేటర్ బుల్లా విజయ కుమార్ శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. అమెను శాలువాతో సత్కరించి పూలబొకే అందించారు. బీజేపీ నాయకులు బుల్లా విజయ్ కుమార్ కార్పొరేటర్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భారతీయ జనతా పార్టీ కార్యాలయం లో ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు అడ్డూరి శ్రీరామ్ ఆధ్వర్యంలో నూతనంగా బీజేపీ పార్టీ లో చేరిన రాష్ట్ర నాయకులను రాష్ట్ర అధ్యక్షురాలు ,మాజీ కేంద్రమంత్రి శ్రీమతి దగ్గుబాటి పురంధేశ్వరి తో పరిచయ వేదిక ఏర్పాటు చేయటం జరిగినది..ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీజేపీ స్థాయి నాయకులు , కార్యకర్తలు , మహిళా నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా సూపర్ స్టార్ కృష్ణ జయంతి!!!



**మచిలీపట్నం మే 31 :(వార్తా ప్రభ ప్రతినిధి)** తెలుగు సినిమా నటుడు, దర్శకుడు, నిర్మాత గా తెలుగు చిత్ర సీమ రారాజు సూపర్ స్టార్ కృష్ణ. 1970లు, 80ల్లో తెలుగు సినిమా హీరోగా ప్రజాదరణ సాధించి, సూపర్ స్టార్‌గా ప్రఖ్యాతి పొందాడు. సూపర్ స్టార్ కృష్ణ జయంతి వేడుకను మచిలీపట్నం కోనేరు సెంటర్ నందు శుక్రవారం అభిమానులు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి సీతలపనీయంను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మచిలీపట్నం మున్సిపల్ మాజీ చైర్మన్ మోట మర్రి బాబా ప్రసాద్ నీ ఆహ్వానించారు. ఈ సందర్భంగా సూపర్ స్టార్ కృష్ణ అభిమానీ వేముల దుర్గారావు మాట్లాడుతూ సూపర్ స్టార్ కృష్ణ భౌతికంగా మనతో లేకపోయినా ఆయన తెలుగు సినిమా ఉన్నంతకాలం మా మనస్సు లో శాశ్వతంగా ఉంటారని అన్నారు. ప్రతి సంవత్సరం కృష్ణ జయంతి నీ పురస్కరించుకొని సేవా కార్యక్రమం చేపడుతున్నామని తెలిపారు.

# అధికారంలో ఉండగా ఉద్యమకారులను, తెలంగాణ గీతాన్ని అవమానించిన బిఆర్ఎస్

## - కాంగ్రెస్ ఓబీసీ సెల్ రాష్ట్ర కో-ఆర్డినేటర్ గోంటి విక్రమ్ యాదవ్



**హైదరాబాద్, మే 31 :(వార్తా ప్రభ ప్రతినిధి)** అధికారంలో ఉండగా ఉద్యమకారులను, తెలంగాణ గీతాన్ని అవమానించిన బీ ఆర్ఎస్ పార్టీ , ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో వారికి దక్కుతున్న గుర్తింపును తట్టుకోలేనీ కేసీఆర్ కుటుంబ సభ్యులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై అవాకులు చవాకులు పెలడం సిగ్గుచేక్కని కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ రాష్ట్ర కో-ఆర్డినేటర్ గొంటి విక్రమ్ యాదవ్ అన్నారు. తెలంగాణ అధికారిక చిహ్నంలో రాచరిక పోకడలను అవలంబించి, అన్నం పెట్టే రైతన్నలను.. తెలంగాణ తొలి,మలి ఉద్యమకారుల జాడ లేకుండా చిహ్నన్ని తయారుచేసి పది సంవత్సరాలు తెలంగాణలో చిందులేసిన బీఆర్ఎస్ కి కాంగ్రెస్ పార్టీ ప్రస్తుతం బుద్ధి చెబుతుందని చెప్పారు. అమాయక ప్రజలను రెచ్చగొడుతూ , తెలంగాణ ఉద్యమం తానే చేసామని ఇన్ని రోజులు చెప్పుకుంటూ పబ్బం గడిపిన కేసీఆర్ కు, ప్రస్తుతం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిహ్నం మార్పుతో ఉద్యమకారులకు దక్కుతున్న ప్రాధాన్యాన్ని కేసీఆర్ కుటుంబం జీర్ణించుకోలేకపోతుందని ఆవేదన చెందారు. తెలంగాణ వస్తే ఇంటికో ఉద్యోగం వస్తుందంటూ విద్యార్థులు, యువకులను రెచ్చగొట్టి వారి మరణానికి కారణమై న కెసిఆర్ 10 సంవత్సరాలు అధికారాన్ని అనుభవించి ఉద్యోగాల ఊసు లేకుండా ఎంతో మంది యువకుల ప్రాణాలు తీసిందని అన్నారు. అటువంటి కెసిఆర్ తో జతకట్టి నడిచిన బిజెపి నేడు తెలంగాణ తల్లి సోనియమ్మను రాష్ట్రానికి రావద్దని ఇద్దరు ఒకటిగా మాట్లాడటం విడ్డూరంగా ఉందని తెలిపారు. రాయలసీమ వెళ్లి రొయ్యల పులుసు తిన్న కేసీఆర్, తెలంగాణ నీళ్లను మహారాష్ట్రకు ఇస్తానన్న కెసిఆర్, తెలంగాణలోని కాంట్రాక్టులన్నీ ఆంధ్రా వాళ్లకు అప్పగించి కమిషన్లు తిన్న కేసీఆర్ ఆస్కార్ అవార్డు గ్రహీత అయిన కీరవాణి తోటి తెలంగాణ గీతానికి సంగీతం సమకూర్చితే ఆంధ్ర వాడు అని అనడం గురిగింజ సామెతను గుర్తు చేస్తుందని ఎద్దేవా చేశారు. తెలంగాణ ప్రజలను ప్రగతి భవన్, సెక్రటేరియట్ గేటును తాకనివ్వని కేసిఆర్ కు.. దొరల ఆనవాళ్లను కూకటి వేళ్ళతో పెకిలించి వేస్తున్న రేవంత్ రెడ్డి పాలనపై గొంతు చించుకోవడం దయ్యాలు వేదాలు వల్లించినట్టుగా ఉందని వెల్లడించారు. తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలకు ముఖ్య అతిథిగా వచ్చేస్తున్న సోనియమ్మ కు తెలంగాణ ప్రజలంతా స్వాగతం పలుకుతామని కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ రాష్ట్ర కో-ఆర్డినేటర్ గొంటి విక్రమ్ యాదవ్ స్పష్టం చేశారు.

# పదవీ విరమణ పొందిన పోలీసు సిబ్బందికి పోలీసు కమిషనర్ ఆత్మీయ వీడ్కోలు







**విజయవాడ పశ్చిమ మే 31 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఎన్.టి.ఆర్.జిల్లా నగర పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తించి, కర్తవ్య నిర్వహణలో చిత్తశుద్ధి, అంకిత భావంతో పోలీస్ శాఖ ద్వారా ప్రజలకు విశిష్ట సేవలందించి శనివారం పదవీ విరమణ చేస్తున్న పదిహేడు మంది పోలీస్ అధికారులు మరియు సిబ్బందిని పోలీస్ కమిషనర్ వారి కార్యాలయం లో నగర పోలీస్ కమిషనర్ పి.హెచ్.డి.రామకృష్ణ ఘనంగా వీడ్కోలు పలికారు. సుదీర్ఘకాలం పాటు పోలీస్ శాఖ ద్వారా ప్రజలకు సమర్థవంతమైన సేవలు అందించినందుకు గాను అభినందించి పోలీస్ మర్యాదలతో శాలువాలతో సత్కరించి ఆత్మీయ వీడ్కోలు పలికారు.పదవీవిరమణ పొందిన వారి లోసబ్ఇన్స్పెక్టర్ సి.ఎస్.బి. ఈ కుచేలరావు, సబ్ ఇన్స్పెక్టర్ సి టి సికె.కరిముల్లా,సబ్ ఇన్స్పెక్టర్ సి టి సి ఎస్.వి.ఎస్.రామారావు ఏ.శ్రీనివాసరావు సబ్ఇన్స్పెక్టర్ మూడవ ట్రాఫిక్, ఎం.వెంకటేశ్వర రావుసబ్ఇన్స్పెక్టర్ కృష్ణ లంక, సి.హెచ్.రంగారావు అసిస్టెంట్ సబ్ఇన్స్పెక్టర్ ఐదవ ట్రాఫిక్, ఎం.వెంకటేశ్వర రావు అసిస్టెంట్ సబ్ఇన్స్పెక్టర్ సి.సి.ఆర్.బి, కె.వి.వి.చలం అసిస్టెంట్ సబ్ఇన్స్పెక్టర్ పటమట,ఎస్.కె.అన్వర్ బాషా అసిస్టెంట్ సబ్ఇన్స్పెక్టర్ చందర్లపాడు, వై.ఆర్.వి.వి.సుబ్బారావు అసిస్టెంట్ రిజర్వు సబ్ఇన్స్పెక్టర్ సి.ఏ,ఆర్,బి.లక్ష్మణ రావు ఏ.ఆర్.హెడ్ కానిస్టేబుల్ సి.ఏ,ఆర్, బి.వి. రామయ్య పోలీస్ కానిస్టేబుల్సి.ఎస్.బి, జె.ఆశీర్వాదం హోంగార్డు హెచ్.జి.ఆఫీస్,ఏ.మధుసూధన రావు హోంగార్డు హెచ్.జి.ఆఫీస్, పి.లక్ష్మి మహిళా హోంగార్డు హెచ్.జి.ఆఫీస్, ఎన్.రుపావతిమహిళా హోంగారు హెచ్.జి.ఆఫీస్, కె.సరోజినీ మహిళా హోంగార్డుహెచ్.జి.ఆఫీస్, వున్నారు.ఈ కార్యక్రమంలో ఇన్ చార్జ్ అడ్మిన్ డి.సి.పి. కృష్ణ మూర్తి నాయుడు, ఏ.డి.సి.పి.ఎస్.బి. టి.కనకరాజు, ఏ.ఓ. రంగారావు, ఆంధ్రప్రదేశ్ పోలీస్ అధికారుల సంఘం ఎన్.టి.ఆర్. జిల్లా ప్రెసిడెంట్ ఎం.సోమయ్య, అసోసియేషన్ సంఘ సభ్యులు మరియు సి.పి.ఓ. అధికారులు మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన డాక్టర్ ఉగ్ర



**కనిగిరి మే 31 వార్తా ప్రభ ప్రతినిధి** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని శుక్రవారం హైదరాబాద్ లో కనిగిరి నియోజకవర్గ టిడిపి కూటమి అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఆంధ్రప్రదేశ్ లో జరిగిన ఎన్నికల గురించి, ప్రధానంగా కనిగిరిలో గెలుపు గురించి చర్చించుకున్నారు. ఆంధ్రప్రదేశ్ లో జరిగిన ఎన్నికలలో ప్రజలు మార్పు కోరుకున్నారని టిడిపి కూటమి ఘనవిజయం సాధిస్తుందని, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో కనిగిరి టిడిపి కూటమి అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పేర్కొన్నారు.

# సిపి ఆదేశాల మేరకు వాహనాల తనిఖీ

## ఎస్సై డి మహేందర్..

**వలిగొండ:మే 31 :(వార్తా ప్రభ ప్రతినిధి)**వాహనాల నెంబర్ ప్లేట్లు సరిగ్గా లేని వాహనదారులపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని వలిగొండ ఎస్సై డి మహేందర్ శుక్రవారం సాయంత్రం మండల కేంద్రంలో రాచకొండ సిపి ఆదేశాల మేరకు చిట్యాల,భువనగిరి రహదారిపై వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ.. కొందరు వాహనదారులు వాహనాల నెంబర్లు ట్యాంపరింగ్ అటువంటి వారిపై క్రిమినల్ కేసు నమోదు చేస్తామన్నారు. నెంబర్ ప్లేట్ ట్రాఫిక్ నిబంధనల ప్రకారం ఉండేలా చూసుకోవాల్సిన బాధ్యత వాహనదారులపై ఉందన్నారు. మొత్తం 70 వాహనాలు తనిఖీ చేసిన వాటిలో సరిగ్గా నెంబర్ ప్లేట్ లేని వాహనాలపై 15 కేసులు నమోదు చేసామని ఎస్సై తెలిపారు.



# శిశు విక్రయాలు,అక్రమ దత్తత స్వీకరించిన వారిపై కఠిన చర్యలు.

## - కేసలి అప్పారావు

**మంగళగిరి,మే 31 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో పసి పిల్లలును విక్రయించినా,అనధికారికంగా దత్తత స్వీకరించినా అటువంటి వారిపై శాఖాపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ చైర్మన్ కేసలి అప్పారావు ఆదేశాలు జారీ చేశారు. ఇటీవల రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన ఒక నెల నుండి ఒక సం .లోపు కొంతమంది శిశువులును వివిధ ప్రాంతాల నుండి అక్రమంగా సేకరించి సంతానం కలగలేని దంపతులను లక్ష్యంగా చేసుకుని దేశంలోని ప్రధాన నగరాల కేంద్రాలుగా పసి పిల్లలును కొన్ని లక్షలకు విక్రయిస్తున్న కొంతమంది అంతరాష్ట్ర మధ్యవర్తుల ముఠాను పోలీసు అధికారులు స్టింగ్ ఆపరేషన్ చేసి పట్టుకోవడం జరిగింది.రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన 16 మంది శిశువులు గుర్తించి హైద్రాబాద్ లో శిశు సంరక్షణ కేంద్రంలో చేర్పించడం జరిగింది.ఈ నేపధ్యంలో రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ మరియు రాష్ట్ర పోలీస్ అధికార్లు తక్షణమే విచారణ చేపట్టి నివేదికను రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ కు సమర్పించాలని రాష్ట్ర ప్రభుత్వ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు . ప్రముఖ ప్రింట్ ,ఎలక్ట్రానిక్ మీడియాల్లో వచ్చిన కథనాల నేపథ్యంలో ఈ ఘటనపై సమగ్ర విచారణ చేసి,ఆ బాలల వివరాలు సేకరించడం తో పాటు ఈ బాలల అక్రమ రవాణా రాకెట్ వెనుక ఉన్నవారిని గుర్తించి, తగిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ




మరియు, రాష్ట్ర పోలీస్ ఉన్నత అధికారులకు రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ఆదేశాలు జారీచేసారు.ఇటీవల ప్రముఖ స్వచ్ఛంద సంస్థలు దేశంలో నిర్వహించిన ఒక సర్వేలో బాలల అక్రమ రవాణా ను అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం అనగా ప్రత్యేక నెట్వర్క్ , లింక్లు, ఎప్స్,సోషల్ మీడియా లో పసిపిల్లలు ఫొటోస్ పంపించి అడ, మగ పిల్లలకు ప్రత్యేక కోడ్ లను ఉపయోగించి విక్రయాలు సాగిస్తున్నట్టు తెలిపారు. రాష్ట్రంలో ప్రభుత్వ, ప్రైవేటే ఆసుపత్రిల్లో , ఫెర్టిలిటీ కేంద్రాలు, క్లినిక్ లలో నిరంతరం నిఘా,పర్యవేక్షణ ఉంచాలని, గ్రామ స్థాయిలో అంగన్వాడి , సచివాలయ సిబ్బంది పర్యవేక్షణ ఉండేలా చూడాలని రాష్ట్ర అధికారులను బాలల హక్కుల కమిషన్ ఆదేశాలు జారీ చేశారు. అలాగే శిశువుల విక్రయాల అంశం పై ఎటువంటి సమాచారం అందినా వెంటనే బాలల హక్కుల కమిషన్ దృష్టికి తీసుకొని వస్తే వెంటనే సుమోటోగా తీసుకొని వారిపై తగిన శాఖావరమైన చర్యలు చేపడుతుందన్నారు.ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా రాష్ట్ర స్థాయిలో బాలలు తో పనిచేసే సంబంధిత అధికారులకు, సిబ్బందికి గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు

# ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గీత రచన పోటీ

- ఎంపిక కాబడిన గీతానికి లక్ష రూపాయల పారితోషికం
- డాక్టర్ గజల్ శ్రీనివాస్, అధ్యక్షులు, ఆంధ్ర సారస్వత పరిషత్

**విజయవాడ పశ్చిమ మే 31 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం ఏర్పడి పది ఏళ్లు పూర్తి అయ్యింది. ఉమ్మడి రాజధాని గడువు కూడా పూర్తికానున్నది . అనంతపురం నుండి శ్రీకాకుళం దాక శోభిల్లుతున్న ఆంధ్ర ప్రదేశ్ భౌగోళిక మరియు ఆంధ్ర సాహితీ, సాంస్కృతిక వైభవాన్ని చాటిచెప్పే గీతం అవసరాన్ని ఆంధ్ర సారస్వత పరిషత్ గుర్తించి , సరి క్రొత్త రాష్ట్ర ప్రార్ధనా గీతం రూపొందించి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి అందించాలని సంకల్పించినట్లు డాక్టర్ గజల్ శ్రీనివాస్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి రాష్ట్రం లో రాష్ట్ర గీతం గా వున్న "మా తెలుగు తల్లికి మల్లెపూదండ " గీతాన్ని పూర్వ, అపూర్వ వైభవం గా గుర్తిస్తూ , గౌరవిస్తూనే , దాని స్థానంలో వర్తమాన ఆంధ్రప్రాంత వైభవ స్వాభిమాన గీతాన్ని రూపొందించాలని, అందుకోసం 5 నిమిషాల నిడివిగల గీత రచన పోటీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 30 జూన్ 2024 లోపున అభిలాష కలిగిన కవులు వారు వ్రాసిన గీతాన్ని కార్యదర్శి. ఆంధ్ర సారస్వత పరిషత్, అల్లూరి సత్యనారాయణ రాజు సాంస్కృతిక కేంద్రం, నరసాపురం , పశ్చిమ గోదావరి జిల్లా, ఆంధ్ర ప్రదేశ్. చిరునామాకు పంపవలసిందిగా కోరారు. జూలై 15 వ తారీఖున ఎంపిక కాబడిన గీతాన్ని ప్రకటిస్తామని , ఒక ప్రముఖ సంగీత విద్వాంసులు చే గీతాన్ని స్వరబద్ధం చేయించి , ధ్వని ముద్రణ చేసి తదుపరి ఆ గీతాన్ని ముఖ్యమంత్రి వర్యులకు సమర్పిస్తామని తెలిపారు. ప్రభుత్వం కోరకపోయినా ఈ రాష్ట్ర గీతము యొక్క ఆవశ్యకతను గుర్తించి బాధ్యతగా రూపొందిస్తున్నట్లు తెలిపారు. ఈ గీత ఎంపిక కమిటీని కూడా త్వరలో ప్రకటిస్తామని పరిషత్ అధ్యక్షులు డాక్టర్ గజల్ శ్రీనివాస్, ఉపాధ్యక్షులు డాక్టర్ కడిమిళ్ళ వరప్రసాద్ సహస్రావధాని, మేడికొండ శ్రీనివాస్ చౌదరి, కార్యదర్శి రెడ్డప్ప దవేజీ, సలహాదారు బాబూశ్రీ , ముఖ్య సంచాలకులు కేశిరాజు రాంప్రసాద్ లు ఒక సంయుక్త పత్రికా ప్రకటనలో తెలిపారు.(సంపాదించాల్సి ఫోన్ నెంబర్ రెడ్డప్ప ధవీజీ 9703115588)




# పదవికి వన్నె తెచ్చిన జస్టిస్ ఏ.వి. శేష సాయి!!!



**మచిలీపట్నం మే 31 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఆంధ్ర ప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తిగా కృష్ణా జిల్లా పోర్ట్ పోలియో జడ్జిగా పనిచేస్తున్న జస్టిస్ ఏవి శేష సాయి నాయ్యవ్యవస్థకు అందించినసేవలు ఆదర్శప్రాయం అని మచిలీపట్నం బార్ అసోసియేషన్ కొనియాడారు.జస్టిస్ శేషా సాయి శుక్రవారం హైకోర్టు జడ్జిగా పదవీ విరమణ చేశారు. ఈ సందర్భంగా న్యాయ వ్యవస్థకు చేసిన సేవను గుర్తు చేసుకున్నారు. జస్టిస్ శేష సాయి హైకోర్టు జడ్జిగా పదవి బాధ్యత నిర్వహించుచూ కృష్ణాజిల్లా పోర్ట్ పోలియో జడ్జి గా జిల్లాలో న్యాయవ్యవస్థ ప్రజలకు మరింత అందుబాటులో తీసుకురావడం కోసం ఎంతగానో కృషి చేశారన్నారు .జస్టిస్ శేషా సాయి తన పదవీకాలంలో 23,000 కేసులను పరిష్కరించి ఆదర్శంగా నిలిచారన్నారు.జస్టిస్ శేషాసాయి హైకోర్టు జడ్జితో పాటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర లీగల్ సర్వీసెస్ అథారిటీ ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ గా అందించిన సేవలు ప్రశంసనీయమన్నారు. ముఖ్యంగా ఖైదీల హక్కులను తెలియపరిచే విధంగా రాజమండ్రి విశాఖపట్నం జైళ్లు లో కార్యక్రమాల్లో శిక్షణ తరగతులు నిర్వహించి ఖైదీల యొక్క హక్కులుపరిరక్షించారన్నారు.యువ న్యాయవాదులకు నిర్వహించిన అవగాహన సదస్సులు ఎంతగానో ఉపయోగపడ్డాయి అన్నారు .జస్టిస్ సాయి పలు సివిల్ క్రిమినల్ కేసుల్లో ఇచ్చిన తీర్పులు సుప్రీంకోర్టు కూడా నిర్ధారించిన తీర్పులు ఉన్నాయన్నారు .11 సంవత్సరాలు హైకోర్టు న్యాయమూర్తిగా 25 సంవత్సరాలు న్యాయవాదిగా న్యాయ వ్యవస్థలో సేవలు అందించిన జస్టిస్ శేష సాయి నేటి యువ న్యాయమూర్తులకు ఆదర్శప్రాయం అన్నారు.

# అప్రకటిత విద్యుత్ కోతలు...

# అల్లాడుతున్న ప్రజలు



**కంకిపాడు మే 31 (వార్తా ప్రభ, ప్రతినిధి)** రోహిణి కార్తెలో ఎండలు రోళ్లు పగులుతాయనే సామెతను నిజం చేసేలా అధిక డిగ్రీల ఉష్ణోగ్రతలో ఎండలు కాస్తుంటే, అప్రకటిత విద్యుత్ కోతలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. భానుడి భగభగలు తాళలేక పనులు చేసుకునే వారు ఉదయాన్నే పనులు ముగించుకొని సాయంత్రం సమయాల్లో మిగిలిన పనులును చేసుకుందామని ఇంటి వద్ద, ఆఫీస్ కార్యాలయాల్లో ఉండే వారికి. అప్రకటిత విద్యుత్ కోతలతో జనం ఉక్కిరి బిక్కిరి అవుతున్నరు. పట్టణం, పల్లె, పగలు, రాత్రి అనే తేడా లేకుండా విద్యుత్ కోతలతో ఇళ్లలో నివస్తున్న ఆరోగ్యంగా ఉన్నవారికె ఎండ తీవ్ర గాలులకు అల్లాడిపోతుంటే గర్భిణులు, బాలింతలు, చిన్నపిల్లలు, వృద్ధుల పరిస్థితి వర్ణనాతీతంగా మారింది. వేసవిలో ఎండలో తిగిరితే వడదెబ్బతగులుతుంటారు కానీ పరిస్థితి ఇప్పుడు ఇళ్లలో ఉన్నాకూడా వడదెబ్బలు తగులుతున్నాయి. దీనికి కారణం అప్రకటిత విద్యుత్ కోతలు, విద్యుత్ శాఖ సిబ్బంది నిర్లక్ష్యమని ఆరోపణ వినిపిస్తున్నాయి. నిరంతరం వచ్చి పోయే విద్యుత్ కోతల వలన ఇళ్లలోని ఏసీలు, టీవీ, ఫ్రిజ్లు దెబ్బతింటున్నాయని ప్రజలు వాపోతున్నారు. ఇప్పుడు వస్తున్న విద్యుత్ బిల్లు చాలాదన్నట్టు, తనిఖీలు నిర్వహించి అధికంగా విద్యుత్ లోడు వినియోగించారని వినియోగదారులు వద్ద నుంచి బిల్లుతోపాటు పెనాల్టీలు వేసి మరి డబ్బులు వసూలు చేస్తున్న విద్యుత్ శాఖ అధికారులు నాణ్యమైన నిరంతరం విద్యుత్తు ఎందుకు ఇవ్వటం లేదని ప్రశ్నిస్తున్నారు???. నెలలో ప్రతివారం మెయింటినెన్స్ పేరుతో గంటల తరబడి విద్యుత్తు ఆపుచేసి పనులు చేసిన..... ఎందుకు ఈ విద్యుత్ కోతలు వస్తున్నాయని విద్యుత్ శాఖ సిబ్బంది పై వినియోగదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కరెంటు పోయింది ఎప్పుడు వస్తుందని కార్యాలయానికి ఫోన్ చేస్తే సమాధానం చెప్పకపోవడమే కాకుండా నిర్లక్ష్యంగా. దురుసుగా వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి. ఇప్పటికైనా సంబంధిత విద్యుత్ శాఖ ఉన్నత అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు.




# పొగాకు ఉత్పత్తులను దూరంగా ఉంచి, ఆరోగ్యాలను కాపాడుకోండి

## -ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవ సందర్భంగా గోడ పత్రికను ఆవిష్కరించిన అదనపు ఉప-పోలీస్ కమిషనర్ ఎస్. జయరామ్

**శేరిలింగంపల్లి, మే 31 (వార్తా ప్రభ ప్రతినిధి):**.ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ ఆధ్వర్యంలో ముద్రించిన గోడ పత్రిక ను మాదాపూర్ జోన్ అదనపు ఉప పోలీసు కమీషనర్ ఎస్.జయరాం ఆవిష్కరించారు.ఈ సందర్భాన్ని పురస్కరించుకొని వారు మాట్లాడుతూ ఈ కార్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశం,పొగాకు,ఉత్పత్తుల వినియోగం వలన ఎదురయ్యే అనర్థాలను వివరించి,ప్రజల్లో చైతన్యం కలిగించడానికి ప్రపంచ ఆరోగ్య సంస్థ వారు ప్రతి సంవత్సరం 1988 మే 31నుండి ఒక నినాదంతో నిర్వహిస్తున్నారన్నారు.ఈ సంవత్సరం నినాదం " పొగాకు పరిశ్రమ జోక్యం నుండి పిల్లలను రక్షించడం"అనే నినాదంతో నిర్వహిస్తున్నారన్నారు.పొగాకు, పొగాకు ఉత్పత్తుల వినియోగం వల్ల 18 రకాల క్యాన్సర్ లకు గురవడంతో పాటు గుండె జబ్బులు,టీబీ,ఊపిరితిత్తులు,అల్సర్,ఉదరకోశ వ్యాధులు,కిడ్నీ,మధుమేహం ,దంత,నోటివ్యాధుల లాంటి వాటి బారిన పడతారనీ పేర్కొన్నారు.పొగాకు,పొగాకు ఉత్పత్తుల వల్ల ప్రజల ఆరోగ్యానికి,సమాజానికి, పర్యావరణానికి హాని కలుగుతుందన్నారు.ఈ పొగాకు, పొగాకు ఉత్పత్తుల వినియోగం వల్ల వ్యాధి నిరోధక శక్తి తగ్గిపోతుందనీ,తద్వారా జీవన ప్రమాణం తగ్గుతుందన్నారు.యువతి, యువకులలో ఈ ఉత్పత్తుల వినియోగం వల్ల నపుంసకత్వం పెరిగి,సంతానోత్పత్తి సామర్థ్యం కోల్పోతున్నారని,తాజా నివేదికలు తెలియజేస్తున్నాయన్నారు. పొగాకు,పొగాకు ఉత్పత్తుల వినియోగ విధానం,పొగ వెలువరించేలా వాడడం, (సిగరెట్లు,బీడీలు,చుట్ట, హుక్కా) లాంటి వాటి ద్వారా, మరియు పొగ లేకుండా వాడడం,ఇందులో పొగాకు ఉత్పత్తులైన (పొగాకు నమలడం,గుట్కా,జర్ద,ఖైని, తంబాకు) వంటి వాటి రూపంలో వాడుతూ ఉంటారు. పొగాకు పొడిని ముక్కు ద్వారా పీల్చుతూ ఉంటారు.పొగాకు, పొగాకు ఉత్పత్తులు ఏ రూపంలో ఉపయోగించినా, పైన ఉదాహరించిన వ్యాధులకు గురవుతారు.పొగ త్రాగే వారి కంటే దానిని పీల్చే వారికే ఎక్కువ ప్రమాదం పొంచి ఉంది.వారితో పాటు వీరికి కూడా అనేక వ్యాధులు సంక్రమిస్తాయి.దీనినే 'సెకండ్ హ్యాండ్ స్మోకింగ్'అని అంటారు. పొగాకు,పొగాకు ఉత్పత్తుల వినియోగం వల్ల మన దేశంలో లక్షలాదిమంది, ప్రపంచంలో కోట్లాదిమంది మరణాల పాలవుతున్నారు.దీనితో ఆర్థిక ఇబ్బందులు కూడా ఎదుర్కొంటున్నారు.కావున మనం సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉన్నప్పుడే మన జీవితంలో ఏదైనా సాధించగలుగుతామన్నారు. "ఆరోగ్యమే మహాభాగ్యం" కావున మన ఆరోగ్యం మన చేతిలో ఉండాలంటే,పొగాకు, పొగాకు ఉత్పత్తులు, మద్యపానానికి, మాదకద్రవ్యాల వినియోగానికి దూరంగా ఉండడంతో పాటు, నిత్యం వ్యాయామం, మెడిటేషన్,యోగ,నడక మొదలగునవి కనీసం 40 నిమిషాలు చేయాలన్నారు. సాధ్యమైనంత మేర తాజా ఆకుకూరలు,సీజనల్ ఫ్రూట్స్, పాలు,పాల ఉత్పత్తులు, చేపలు,గ్రుడ్లు,తృణధాన్యాలు, డ్రై ఫ్రూట్స్,పీచు పదార్థాలు అధికంగా ఉండే ఆహారంతో పాటు,పౌష్టిక ఆహారం తీసుకొని,ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు.ఏ విధమైన అనారోగ్యముగా ఉన్నా,అశ్రద్ధ చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించి,వారి సూచనలు పాటించి, ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు వాణి సాంబశివరావు, జనార్ధన్,పాలం శ్రీను, ధర్మసాగర్,జీ.వి రావు,బాలన్న, నేమాని విశ్వశాంతి,జీకీర్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# ఎ.బి.వెంకటేశ్వరరావుకు శుభాకాంక్షలు తెలియజేసిన ఆళ్ల వెంకట గోపాలకృష్ణారావు

**హనుమాన్ జంక్షన్ మే31(వార్తాప్రభ)** విజయవాడలోని సత్యనారాయణపురంలో ఉన్న ప్రింటింగ్ , స్టేషనరీ కమీషనర్ కార్యాలయములో ప్రింటింగ్ మరియు స్టేషనరీ డి.జి.గా పదవీ బాధ్యతలు చేపట్టిన సీనియర్ ఐ.పి.ఎస్. అధికారి ఎ.బి.వెంకటేశ్వరరావును ఈరోజు సాయంత్రం సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు కలిసి దుశ్శాలువతో సత్కరించి, పూలబొకే అందజేసి పదవీ విరమణ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు మాట్లాడుతూ నీతి, నిజాయితీకి మారుపేరైన కృష్ణాజిల్లా బాపులపాడు మండలం, మల్లవల్లిగ్రామానికి చెందిన ఎ.బి. వెంకటేశ్వరరావు సర్వీసులో ఎన్నో కష్టనష్టాలను ఎదుర్కొని చివరగా సుధీర్ఘ న్యాయపోరాటం చేశారన్నారు. అనంతరం డైరెక్టర్ జనరల్ గా ఈరోజు పదవీ విరమణ చేయటం మాకెంతో ఆనందదాయకం అన్నారు. ఆయన శేష జీవితం హనుమాన్ జంక్షన్ అభయాంజనేయ స్వామి ఆశీస్సులతో ఆనందమయంగా సాగాలని కోరుకుంటున్నట్లు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రంగన్నగూడెం ఎం.పి.టి.సి. సభ్యులు పుసులూరు లక్ష్మినారాయణ,గ్రామ ప్రముఖులు కసుకుర్తి అర్జునరావు, ఆలపాటి రవికిషోర్ తదితరులు పాల్గొన్నారు.



Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188